www.epaper.asthram.com

సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

మంగళవారం 9 డిసెంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 102 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## మరోసారి రూపాయి విలువ పతనం

మరోసారి రూపాయి విలువ పతనం అయింది. ఈ రోజు ప్రారంభ ట్రేడింగ్‌లో భారత రూపాయికి ఒత్తిడి ఎదురైంది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 12 పైసలు పడిపోయి.. 90.07 వద్ద ట్రేడ్ అవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో డాలర్‌కు డిమాండ్ పెరగడం, దిగుమతిదారులు, కార్పొరేట్‌ల నుండి పెరుగుతున్న డాలర్ కొనుగోళ్లు రూపాయి బలహీనపడటానికి ప్రధాన కారణాలుగా నిపుణులు పేర్కొంటున్నారు. దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు నిధులను ఉపసంహరించుకోవడం కూడా రూపాయిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు అధిక స్థాయిలో కొనసాగడం రూపాయిపై మరింత ఒత్తిడి పెంచుతుంది.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ



- తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారు
- 2014లో శ్రీమతి సోనియా గాంధీతోపాటు నాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కల సాకారమైంది
- లక్ష్యం పెద్దదైనా సాధిస్తామనే నమ్మకం ఉంది
- కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ
- పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ
- రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ

హైదరాబాద్

తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2047కు సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలన్నదే తమ ఆశయమని ఆయన స్పష్టం చేశారు. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ వేశారని వివరించారు. అలాగే తాము సైతం తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలని అనుకున్నామన్నారు. అందుకు మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తదితరుల నుంచి ఎంతో స్ఫూర్తి పొందామని చెప్పారు. తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. 2014లో శ్రీమతి సోనియా గాంధీతోపాటు నాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కల సాకారమైందని తెలిపారు. భారతదేశంలో యువ రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని చెప్పారు. రానున్న పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి.. 2047లో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని.. నాటికి మనం ఏం సాధించామో చెప్పాలని నిపుణులను - మిగతా3లో



## బెంగాల్ ఎలక్షన్స్ కోసమే "వందేమాతరం" స్టంట్

- వందేమాతరం అంటేనే ఓ చరిత్ర అని దేశంలోని కణం కణంలో అది జీవించే ఉంటుంది
- బెంగాల్‌లో త్వరలో జరగునున్న ఎన్నికల కోసమే కేంద్రం ఈ కొత్త స్టంట్ మ్నొదలుపెట్టింది
- వందేమాతరం పై చర్చ పేరుతో దేశం కోసం పోరాటం చేసిన స్వాతంత్ర్య సమర యోధులపై ఆరోపణలు చేస్తున్నారు.
- కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ



## వందే భారత్ స్లీపర్ వచ్చేస్తోంది!

- తొలి రైలు నడిచేది ఈ మార్గంలోనే..!
- ఈ రైలు సుదూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని అందించనున్నాయి
- తేజస్ రైలు తరహాలో వేగంగా.. రాజధాని రైలు లాంటి సౌకర్యాలు కలిగిన తొలిరైలు ఢిల్లీ-పాట్నా మార్గంలో నడువనున్నది
- ఈ రైలు ప్రారంభోత్సవానికి సంబంధించిన పనులన్నీ తుది దశలో ఉన్నాయి



## జిన్నా వ్యతిరేకిస్తే నెహ్రూ సమర్థించారు

- వందేమాతరంపై చర్చలో మోదీ
- కాంగ్రెస్ పార్టీ ముస్లింలీగ్‌కు దాసోహం అనడం, వందేమాతర గీతాన్ని ముక్కలు చేయాలని నిర్ణయించడం దురదృష్టకరం
- జిన్నా నిరసనకు దిగడంతో సుభాష్ చంద్రబోస్‌కు నెహ్రూ లేఖ రాశారు
- గీతంలోని కొన్ని భాగాలు ముస్లింలకు నచ్చకపోవచ్చు

# తెలంగాణ ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోంది


- వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్ కొనసాగుతోంది
- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం
- తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి
- మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నాం



హైదరాబాద్

నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ముందుకెళ్తోందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వెల్లడించారు. సోమవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ వర్మ మాట్లాడుతూ.. వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్ కొనసాగుతోందన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో స్థిరమైన, - మిగతా3లో

## చరిత్రలో తొలిసారి ట్రిలియన్ డాలర్లు దాటిన చైనా వాణిజ్య మిగులు



- అమెరికాకు భారీగా పడిపోయిన చైనా ఎగుమతులు
- యూరప్, ఆస్ట్రేలియాకు గణనీయంగా పెరిగిన ఎగుమతులు
- చైనాపై టారిఫ్‌లు విధించే అవకాశం ఉందని ఫ్రాన్స్ హెచ్చరిక

# బిల్డప్ బాబాయ్ రేవంత్ రెడ్డి.. ఏం మాట్లాడినా అబద్ధమే



హైదరాబాద్

రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శకత లేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ నేతలతో కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు. - మిగతా3లో

- ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు
- 'రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు
- ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు
- రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?
- ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు



## శీతాకాల విడిది హైదరాబాద్‌కు రాష్ట్రపతి

- ఈ నెల 17 నుంచి 22వ తేదీ వరకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ద్రౌపదీ ముర్ము విడిది చేయనున్నార
- సాంప్రదాయంలో భాగంగా ప్రతి సంవత్సరంలో డిసెంబర్ నెలలో శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి హైదరాబాద్‌లో బస చేస్తారు.

# వందే భారత్ స్లీపర్ వచ్చేస్తోంది!

భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను తీసుకువచ్చింది. దేశవ్యాప్తంగా వివిధ నగరాల మధ్య ఈ సెమీ హైస్పీడ్ రైళ్లు దూసుకెళ్తున్నాయి. త్వరలోనే వందే భారత్ స్లీపర్ వెర్షన్‌ను సైతం పట్టాలెక్కించబోతున్నది. ఈ రైలు సుదూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని అందించనున్నాయి. తేజస్ రైలు తరహాలో వేగంగా.. రాజధాని రైలు లాంటి సౌకర్యాలు కలిగిన తొలిరైలు ఢిల్లీ-పాట్నా మార్గంలో నడువనున్నది. డిసెంబర్ చివరి నాటికి ఈ రైలు రాకపోకలు సాగించే అవకాశాలున్నాయి. ఈ రైలు ప్రారంభోత్సవానికి సంబంధించిన పనులన్నీ తుది దశలో ఉన్నాయి. ఈ రైలును ప్రారంభోత్సవం కోసం ప్రయాణికులు సైతం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నివేదిక ప్రకారం.. బెంగళూరులోని బీఈఎంఎల్, భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో తయారవుతున్న ఈ వందే భారత్ స్లీపర్ రెండు రేక్‌లలో ఒకటి ఇప్పటికే పూర్తయ్యింది. తొలి రేక్ డిసెంబర్ 12న ఉత్తర రైల్వేకు బయలుదేరుతుంది. ఆ తర్వాత ఢిల్లీ-పాట్నా మార్గంలో ట్రయల్ రన్ నిర్వహించనున్నారు. ఈ రైలులో 16 కోచ్‌లు 827 బెర్త్‌లో ఉంటాయి. ఇందులో 611 థర్డ్ ఏసీ, 188 సెకండ్ ఏసీ, 24 ఫస్ట్ ఏసీ బెర్తులు ఉంటాయి. ఈ రైలును అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దారు. రైలులో ఆటోమేటిక్ డోర్లు, బయో టాయిలెట్స్, సీసీటీవీ కెమెరాలు, వ్యక్తిగత రీడింగ్ లైట్లు, ప్రీమియం క్వాలిటీతో సౌకర్యవంతమైన ఇంటీరియర్ ఉంటుంది. ఈ రైలు గంటకు గరిష్టంగా 160 కిలోమీటర్ల వేగంతో నడిచేలా రూపొందించారు. ఇందులో కవచ్ సిస్టమ్, క్రాష్ రెసిస్టెంట్ స్ట్రక్చర్ వంటి అధునాతన భద్రత టెక్నాలజీ అమర్చారు. అవసరమైతే కోచ్ సంఖ్యను 24కు పెంచనున్నారు. ఢిల్లీ-రాజేంద్రనగర్ మార్గంలో తేజస్ మార్గంలో నడపాలని రైల్వేశాఖ నిర్ణయించింది. వారంలో ఆరు రోజులు రాకపోకలు సాగిస్తుంది. రైలు సాయంత్రం పట్నా రాజేంద్రనగర్ టెర్మినల్ నుంచి సాయంత్రం బయలుదేరి ఉదయం ఢిల్లీకి చేరుకుంటుంది. తిరిగి తేజస్ రైలు తరహాలోనే నడుస్తుంది. నెలాఖరు నాటికి వందే భారత్ స్లీపర్ రైలును రెగ్యులర్‌గా నడిపేందుకు సన్నాహాలు చేస్తున్నట్లుగా దానాపూర్ డివిజన్ ధ్రువీకరించింది.



# జిన్నా వ్యతిరేకిస్తే నెహ్రూ సమర్థించారు

**న్యూఢిల్లీ:** వందేమాతరం గీతానికి కాంగ్రెస్ పార్టీ, జవహర్ లాల్ నెహ్రూ 'అన్యాయం' చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జాతీయ గీతం విషయంలో కాంగ్రెస్ పార్టీ రాజీపడితే, మాజీ ప్రధాని నెహ్రూ వందేమాతర గీతంలోని కొన్ని భాగాలు ముస్లింలకు నచ్చకపోవచ్చని అన్నారని తెలిపారు. వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారంనాడు పార్లమెంటులో జరిగిన ప్రత్యేక చర్చను మోదీ ప్రారంభించారు. వందేమాతర గీతానికి ఉన్న ఘన చరిత్ర, వలసపాలనకు వ్యతిరేకంగా వందేమాతర గీతం ప్రజల్లో రగిలించిన దేశభక్తి స్ఫూర్తిని వివరించారు.

కాంగ్రెస్ పార్టీ ముస్లింలీగ్‌కు దాసోహం అనడం, వందేమాతర గీతాన్ని ముక్కలు చేయాలని నిర్ణయించడం దేశ దురదృష్టమని ప్రధాని ఈ సందర్భంగా అన్నారు. జిన్నా నిరసనకు దిగడంతో సుభాష్ చంద్రబోస్‌కు నెహ్రూ లేఖ రాశారని, గీతంలోని కొన్ని భాగాలు ముస్లింలకు నచ్చకపోవచ్చని అందులో పేర్కొన్నారని,



గీతాన్ని సమీక్షించాలని కోరారని వివరించారు. వందేమాతరం రాసిన వేళ భారతదేశం బానిసత్వంలో ఉందని, 100 ఏళ్లు పూర్తయిన వేళ భారత్ రాజ్యాంగం గొంతు నొక్కేశారని, 1975లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించారని మోదీ గుర్తుచేశారు. దేశభక్తులను జైళ్లలోకి నెట్టేశారని అన్నారు. భారతదేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని పేర్కొన్నారు. వందేమాతర గీతం గొప్పతనాన్ని పునరుద్ధించుకునే గొప్ప అవకాశం ఇప్పుడు వచ్చిందని చెప్పారు. ఈ అవకాశాన్ని వదులుకోరాదని సూచించారు. బ్రిటిష్ వారు 1905లో బెంగాల్‌ను విభజించినప్పుడు వందేమాతరం ఒక ఆయుధంలా బలంగా నిలబడి ఐక్యతా స్ఫూర్తిని రగిల్చిందని మోదీ చెప్పారు. విభజించి పాలించాలనే విధానాన్ని బ్రిటిషర్లు అవలంభించినప్పుడు బెంగాల్ మేథో శక్తి దేశానికి మార్గదర్శకం చేసిందని అన్నారు. దేశాన్ని ఏకతాటిపై నడిపించిన వందేమాతర గీతానికి పునర్వైభవం రావాలని, ఇవాల్టి చర్చలు భవిష్యత్ తరానికి స్ఫూర్తి కావాలని, 2047 వికసిత్ భారత్ నెరవేరాలంటే వందేమాతరం స్ఫూర్తి అవసరమని ప్రధాని ఉద్బోధించారు.

# కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది . 2023లో వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ కె శంకర అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌కు సమాధానం ఇవ్వాలని సిద్ధరామయ్యను ఆదేశిస్తూ కోర్టు ఇవాళ నోటీసులు జారీచేసింది. కాగా 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధన ప్రకారం సిద్ధరామయ్య అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని, వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించాలని పిటిషనర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరిం చింది. దాంతో పిటిషనర్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు ఇవాళ సిద్ధరామయ్యకు నోటీసులు జారీచేసింది. ఒకవైపు కర్ణాటకలో సీఎం మార్పుపై ఊహాగానాలు తీవ్ర స్థాయిలో చక్కర్లు కొడుతున్న వేళ సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశమైంది. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో డీకే శివకుమార్‌కు ఆర్థిక నేరాల విభాగం నోటీసులు జారీచేసింది. ఆర్థిక విషయాలు, లావాదేవీలపై శివకుమార్ వివరణ కోరుతూ %జూాెెౌ% నోటీసులు ఇచ్చింది.



## గోవా ప్రమాదం:
## తొలిసారి స్పందించిన నైట్‌క్లబ్

**గోవా:** గోవాలోని నార్త్ గోవా నైట్‌క్లబ్ 'బిర్చ్ బై రోమియో లేన్'లో జరిగిన ఘోర అగ్నిప్రమాదం దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ విషాద ఘటనలో 25 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం జరిగిన అనంతరం క్లబ్ యజమాని సౌరభ్ లూత్రా పరారీలో ఉన్నాడు. పోలీసులు అతని కోసం గాలిస్తున్నారు.



తాజాగా క్లబ్ యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. జరిగిన ప్రాణనష్టంపై తాము తీవ్రంగా చలించిపోయామని విచారం వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీనిచ్చింది. కాగా క్లబ్ వ్యవహారాలను చూస్తున్న మేనేజర్ భరత్‌ను పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన తర్వాత, లూత్రా అదృశ్యం చర్చనీయాం శమైంది. భారతదేశం అంతటా 50 రెస్టారెంట్లను నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకున్న లూత్రా, 'రోమియో లేన్', 'బిర్చ్ అండ్ మామాస్ బుయోయి'కి ఛైర్మన్‌గా వ్యవహరిస్తు?న్నారు. కాగా గోవాకు చెందిన సామాజిక కార్యకర్త తాహిర్ నోరోన్హా మాట్లాడుతూ లూత్రా.. గోవాకు అరుదుగా వస్తుంటాడని, చట్టపరమైన చర్యలకు దూరంగా ఉంటూ, అన్నింటికీ తన ప్రతినిధులను పంపుతాడన్నారు. క్లబ్ సిబ్బంది మాట్లాడుతూ లూత్రా నెలకు ఒకసారి మాత్రమే క్లబ్‌ను సందర్శిస్తారని, ఉద్యోగులతో అరుదుగా మాట్లాడతారని తెలిపారు. పరారీలో ఉన్న లూత్రో కోసం పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో సుమారు 100 నుండి 200 మంది డ్యాన్స్ ఫ్లోర్‌లో ఉన్నారని సమాచారం. మంటలు చుట్టుముట్టడంతో, ప్రాణాలను కాపాడుకోవడానికి కొందరు వంటగదివైపునకు పరుగెత్తారు. అక్కడే వారు సిబ్బందితో పాటు చిక్కుకుపోయారు. కాగా గోవా పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. యజమాని సౌరభ్ లూత్రాను, అతని సోదరులను పట్టుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో లూత్రా కోసం దేశవ్యాప్తంగా లుక్ అవుట్ నోటీసు జారీ చేశారు. అగ్నిప్రమాదానికి దారితీసిన సంఘటనల పూర్తి క్రమాన్ని, భద్రతా ఉల్లంఘనలను అధికారులు పరిశీలిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో క్లబ్‌లో సరైన నిష్క్రమణ మార్గాలు లేకపోవడం, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించకపోవడం తదితర అంశాలపై అధికారులు దృష్టి సారించారు.

## ప్రధాని దేశ చరిత్రను వక్రీకరించి తిరగరాసేందుకు ప్రయత్నించారు గౌరవ్ గొగోయ్





ప్రధాని నరేంద్రమోదీపై ప్రతిపక్ష కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. లోక్‌సభలో వందేమాతరంపై చర్చ సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ చేసిన వ్యాఖ్యలను.. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష ఉప నాయకుడు గౌరవ్ గొగోయ్ తప్పుపట్టారు. వందేమాతరం పై చర్చ సందర్భంగా ప్రధాని దేశ చరిత్రను వక్రీకరించి తిరగరాసేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. బీజేపీ ఎంత ప్రయత్నించినా నెహ్రూ వారసత్వాన్ని అడ్డుకోలేదని గౌరవ్ గొగోయ్ వ్యాఖ్యానించారు. వందేమాతరం గేయానికి ప్రాముఖ్యతను ఇచ్చింది, ఆ గేయానికి జాతీయ గేయం హోదాను కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన గుర్తుచేశారు. ఏ అంశంపై మాట్లాడినా దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరును, కాంగ్రెస్ పార్టీ పేరును ప్రస్తావించడం ప్రధాని మోదీకి అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. ఆపరేషన్ సింధూర్‌పై చర్చ సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ నెహ్రూ పేరును 14 సార్లు, కాంగ్రెస పార్టీ పేరును 50 సార్లు ప్రస్తావించారని గొగోయ్ తెలిపారు. అదేవిధంగా 75వ రాజ్యాంగ దినోత్సవరం సందర్భంగా కూడా ప్రధాని మాట్లాడుతూ.. నెహ్రూ పేరును 10 సార్లు, కాంగ్రెస్ పేరును 26 సార్లు ప్రస్తావించారని చెప్పారు. వందేమాతరం గేయానికి ప్రాముఖ్యతనిచ్చిన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు.

## బెంగాల్ ఎలక్షన్స్ కోసమే "వందేమాతరం" స్టంట్



**ఢిల్లీ:** పార్లమెంట్ లో వందేమాతరంపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడారు. దేశంలోని ఎన్నికల సంస్కరణలపై చర్చ పెట్టకుండా దాని నుంచి దృష్టి మరల్చాడానికే కేంద్ర ప్రభుత్వం వందేమాతరంపై చర్చ పేరుతో కొత్త కార్యక్రమం ప్రారంభించిందని ఆరోపించారు. వందేమాతరం అంటేనే ఓ చరిత్ర అని దేశంలోని కణం కణంలో అది జీవించే ఉంటుందని ఆమె అన్నారు. బెంగాల్‌లో త్వరలో జరగునున్న ఎన్నికల కోసమే కేంద్రం ఈ కొత్త స్టంట్ మ్నొదలుపెట్టిందన్నారు. వందేమాతరం పై చర్చ పేరుతో దేశం కోసం పోరాటం చేసిన స్వాతంత్ర్య సమర యోధులపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. బీజేపీ ఎప్పుడు ప్రజలకు గతమే చూపిస్తుందని భవిష్యత్తు ఆ పార్టీ చూడదని ప్రజలను చూడనివ్వదని దుయ్యబట్టారు. మోదీకి మాటలు ఎక్కువ చేతలు తక్కువని, డైవర్ట్ పాలిటిక్స్ చేయడం బీజేపీకి వెన్నెతో పెట్టిన విద్య అన్నారు. మాజీ ప్రధాని నెహ్రూని విమర్శిస్తున్నారని ఆయన దేశం కోసం 12 ఏళ్లు జైలులో ఉన్నారని ప్రియాంక అన్నారు. ఒకవేళ ఆయన ఇస్రోను ప్రారంభించకపోతే మంగళయాన్ యాత్ర జరిగేదా అని ప్రశ్నించారు. నెహ్రూ ఎయిమ్స్ ను ఏర్పాటు చేయకపోతే కరోనా వైరస్ ను ధీటుగా ఎదుర్కొనే వాళ్లమా అని అడిగారు. ప్రస్తుతం ఉన్న సమస్యలను వదిలేసి వందేమాతరం పై చర్చ జరుపుతున్నట్లుగా ప్రత్యేకంగా మాజీ ప్రధాని నెహ్రూపై చర్చ జరుపుదామని ప్రియాంక గాంధీ పార్లమెంటులో మాట్లాడారు. వందేమాతరం 150 ఏళ్ల వేడుక సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ముస్లింలకు నచ్చదనే కారణంగా వందేమాతరాన్ని వ్యతిరేకించడంలో జవహర్ లాల్ నెహ్రూ, జిన్నాను అనుసరించాడన్నారు. 1937లో ముస్లిం లీగ్ వందేమాతర గీతానికి వ్యతిరేకంగా ప్రచారం చేపట్టిందని తెలిపారు. అయితే దానిని వ్యతిరేకించాల్సింది పోయి వారి నిరసనలకు తలొగ్గి వందేమాతరం గీతం నుంచి కొన్ని పంక్తులను జవహర్ లాల్ నెహ్రూ తొలగించారని మోదీ అన్నారు. దీంతో ప్రధానిపై ప్రియాంక గాంధీ విమర్శలు చేశారు.

## చరిత్రలో తొలిసారి ట్రిలియన్ డాలర్లు దాటిన చైనా వాణిజ్య మిగులు



అమెరికాతో వాణిజ్య యుద్ధం కొనసాగుతున్నప్పటికీ చైనా సరికొత్త చరిత్ర సృష్టించింది. ఆ దేశ వార్షిక వాణిజ్య మిగులు చరిత్రలో తొలిసారిగా 1 ట్రిలియన్ డాలర్ల మార్కును దాటింది. అమెరికాకు ఎగుమతులు భారీగా పడిపోయినప్పటికీ, ఇతర దేశాలకు రికార్డు స్థాయిలో ఉత్పత్తులను ఎగుమతి చేయడం ద్వారా చైనా ఈ ఘనత సాధించింది. చైనా జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ కస్టమ్స్ ఈరోజు విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఈ ఏడాది తొలి 11 నెలల్లో చైనా వాణిజ్య మిగులు 1.08 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ఒక్క నవంబర్‌లోనే ఎగుమతులు గతేడాదితో పోలిస్తే 5.9 శాతం పెరిగాయి. ఇదే సమయంలో అమెరికాకు ఎగుమతులు 28.6 శాతం తగ్గి 33.8 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక విధించిన భారీ టారిఫ్‌లతో అమెరికా మార్కెట్‌కు గండిపడింది. అయితే, చైనా ఎగుమతిదారులు యూరోపియన్ యూనియన్, ఆస్ట్రేలియా, ఆగ్నేయాసియా దేశాలపై దృష్టి సారించి ఈ నష్టాన్ని అధిగమించారు. నవంబర్‌లో యూరోపియన్ యూనియన్‌కు ఎగుమతులు 14.8 శాతం పెరగగా, ఆస్ట్రేలియాకు 35.8 శాతం వృద్ధి నమోదైంది. అయితే, చైనా భారీ వాణిజ్య మిగులుపై పశ్చిమ దేశాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ వాణిజ్య అసమతుల్యతను సరిదిద్దకపోతే అమెరికా బాటలోనే యూరప్ కూడా టారిఫ్‌లు విధించాల్సి వస్తుందని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ తాజాగా చైనాను హెచ్చరించారు. మరోవైపు, చైనాలో ఆస్తి రంగ సంక్షోభం, బలహీనమైన దేశీయ డిమాండ్ కారణంగా ఆర్థిక వ్యవస్థ ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో పెరిగిన ఎగుమతులు దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా మారాయి.

## ఇండిగో : రూ. 827 కోట్లు రీఫండ్, సగం బ్యాగులు వాపసు



**న్యూఢిల్లీ:** భారతదేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో, భారీ విమానాల రద్దు, నియంత్రణ చర్యలు లాంటి సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. వందలాది విమానాలను రద్దు చేసిన అనేకమంది ప్యాసెంజర్లను చెప్పరాని ఇక్కట్ల పాలు చేసింది. ప్రయాణీకులకు రద్దు చేసిన టికెట్ల ఫీజును పూర్తిగా వాపసు చేయడంతోపాటు, వారి లగేజీని సురక్షితంగా అందించాల్సిన బాధ్యత కూడా ఇండిగోదేనని విమానయాన శాఖ స్పష్టం చేసింది. లేని పక్షంలో నియంత్రణ సంస్థ చర్యలకు సిద్ధంగా ఉండాలని ప్రకటించింది. ఈ పరిణామాలతో దిగి వచ్చిన ఇండిగో ప్రయాణీకులకు బహిరంగ క్షమాపణ చెప్పడంతో పాటు, సంబంధిత చర్యకు ఉపక్రమించింది. ఈ క్రమంలో రూ.827 కోట్ల విలువైన టిక్కెట్లను తిరిగి చెల్లించిందని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అధికారులు 2 వారాల్లో రూ.827 కోట్లు ఇండిగో తిరిగి చెల్లించింది. అలాగే 9,000 బ్యాగుల్లో 4,500 తిరిగి ఇచ్చింది. నవంబర్ 21, డిసెంబర్ 7 మధ్య క్యాన్సిల్ 9,55,591 టిక్కెట్ల సొమ్మును తిరిగి చెల్లించినట్లు అధికారులు తెలిపారు. డిసెంబర్ 1-7తేదీల మధ్య రూ.569 కోట్ల విలువైన దాదాపు ఆరు లక్షల టిక్కెట్ల రద్దు సొమ్మును తిరిగి చెల్లించినట్లు వారు తెలిపారు. 9వేల బ్యాగుల్లో దాదాపు 4,500 కూడా వినియోగదారులకు డెలివరీ చేశారు. రాబోయే 36 గంటల్లో బ్యాలెన్స్ బ్యాగులను డెలివరీ చేయనున్నట్టు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తెలిపింది. సోమవారం 138 గమ్యస్థానాలకు గాను 137 విమానాలకు 1,802 విమానాలను నడపాలని యోచిస్తోంది.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ సమయంలోనే తెలంగాణ రైజింగ్–2047 దార్శనికతకు బీజం పడిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. మనమేదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటాం%ొ% ప్రజల మద్దతు కోరుతామన్నారు. భవిష్యత్తు కోసం మన కలలు నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నామన్నారు. అందుకు అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నామన్నారు.

**అదృష్టంగా భావిస్తున్నా: సీఎం రేవంత్**

ఈ గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు రావడం మన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వ్యాపార వేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులతోపాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులకు సీఎం రేవంత్ ధన్యవాదాలు చెప్పారు. ఈ సమ్మిట్‌లో మీ సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

**అపారమైన అవకాశాలు..**

తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. మంచి సానుకూల వాతావరణం కూడా ఉందన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న రాష్ట్రాన్ని.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని తాము సంకల్పించామని చెప్పారు. దేశంలో తెలంగాణ దాదాపు 2.9% జనాభా కలిగి ఉందని గుర్తు చేశారు. దేశ జీడీపీలో తెలంగాణ నుంచి దాదాపు 5% వాటాను అందిస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి




భారత దేశ జీడీపీలో 10 శాతం వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది తమ లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు.

**మూడు భాగాలుగా..**

సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. ఇలా తెలంగాణను మూడు భాగాలుగా విభజించి.. ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్ధేశించుకున్నామని వివరించారు. ఇలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే మొట్టమొదటిదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందుకోసం కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ మోడల్స్ నిర్దేశించామని చెప్పారు.

**తాము సైతం అదే నమూనా..**

ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్–డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. చైనాలోనే ఈ ప్రావిన్స్ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అని తెలిపారు. 20 ఏళ్లలో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులతో పాటు వృద్ధి రేటు సాధించారని వివరించారు. తెలంగాణలో సైతం తాము అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నామని చెప్పారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి తామేంతో ప్రేరణ పొందామన్నారు. ప్రస్తుతం ఆయా దేశాలతో తాము పోటీ పడాలనుకుంటున్నామని తెలిపారు. ఈ తెలంగాణ రైజింగ్ ప్రయాణంలో సహకరించడానికి, పెట్టుబడి పెట్టడానికి, తమకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆకాంక్షిస్తూ మీ అందరినీ ఆహ్వానించామన్నారు.

**బలంగా విశ్వసిస్తున్నా: సీఎం రేవంత్ రెడ్డి**

ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు.. కానీ ఆ విజన్‌ను సాధించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తమ టీమ్‌కు తాను చెప్పేదొక్కటేనన్నారు. కష్టంగా ఉంటే..వెంటనే చేపడుదాం. అసాధ్యం అని అనుకుంటే.. వారికి కొంత గడువు ఇస్తానని పేర్కొన్నారు. ఇవాళ తాను నిన్నటి కంటే ఎక్కువ విశ్వాసంతో, నమ్మకంతో ఉన్నానన్నారు. నిన్నటిది ఒక కల, ఒక ప్రణాళిక ఇవాళ మీరందరూ తమతో చేరారని.. ఈ ప్రయాణంలో భాగస్వాము లుగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. మీ అందరి మద్దతుతో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలన్నింటినీ సాధించగలమని బలంగా విశ్వసిస్తున్నానన్నారు. ఈ తెలంగాణ రైజింగ్ నిరంతర ప్రక్రియ.. %జశీఎవ ఖఅఽ యశీఱఅ్ ష్ట్రవ తీఱంవ%.. అంటూ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తూ.. తన ప్రసంగాన్ని ముగించారు.

**ముగిసిన ఆరంభ వేడుకలు..**

సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం అనంతరం ఈ సమ్మిట్ ప్రారంభ వేడుకలు ముగిశాయి. ఆనంతరం వివిధ రంగాలపై సదస్సులు ప్రారంభమైనాయి. సెమీకండక్టర్ రంగంపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. విద్యా రంగంలో గ్లోబల్ సెంటర్‌గా తెలంగాణ చర్చ గోష్టిలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.

# పెన్షన్ కోసం లంచాలు...




**అదిలాబాద్ :** ఆసరా కోసం దివ్యాంగుల సంఘం నాయకులను సంప్రదిస్తే సాయం చేయాల్సిన నేతలే చేతివాటం ప్రదర్శిస్తూ అందినంత దోపిడీ చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తున్నాయిదివ్యాంగుల హక్కుల కోసం సంఘాన్ని ఏర్పాటు కొందరు లీడర్లు సంఘం పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతూ అమాయక దివ్యాంగులను బురి డీ కొట్టించి ప్రభుత్వ సంక్షేమ పథకాల పేరుతో మోసం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తు న్నారు. నిర్మల్ జిల్లాలోని నిర్మల్, భైంసా , ఖానాపూర్ మున్సిపాలిటీలతోపాటు 18 మం దలాల్లో సుమారు 18,856 మంది దివ్యాంగులు ఉండగా అందులో 10,548 దివ్యాం గులు ప్రభుత్వం పెన్షన్ వస్తుంది. దివ్యాంగుల సంక్షేమం వారి హక్కుల సాధనకు జిల్లాలో దివ్యాంగుల సంక్షేమ సంఘాలను కొందరు నేతలు ఏర్పాటు చేసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. జిల్లాలో మొత్తం 11 సంఘాలు ఉండగా ఏడు సంఘాలు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు దివ్యాంగుల సంక్షే మం కోసం పాటుపడుతున్నామంటూ గొప్ప లు చెప్పుకొని సంక్షేమం పేరుతో అక్రమవస్తుల కు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తు న్నాయి.ప్రతినెల సమావేశాలు నిర్వహించుకుంటూ ప్రెస్ నోట్లను రిలీజ్ చేస్తూ తమ సం ఘం దివ్యాంగుల కోసం కృషి చేస్తుందని ఆర్భాటాలు బాటలు చెప్పిన నాయకులు అమాయక దివ్యాంగుల అవసరాలను ఆసరా గా చేసుకుని ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను తాము చెప్పిన వారికే పథకాలు వర్తి స్తాయని నమ్మబలికి వారి వద్ద నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈనెల 3న జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో కార్యాలయంలో మంజులాపూర్‌కు చెందిన పోశవ్వ దివ్యాంగుల సంఘంలో పనిచేస్తున్న శివ అనే వ్యక్తిని పింఛన్ కోసం 7000 వసూ లు చేయగా పెన్షన్ రాకపోవడంతో కాలర్ పట్టి నిలదీసిం ది. లోకేశ్వరం మండలం ధర్మవరం చెందిన ఓ కుటుంబం ట్రై సైకిల్ కోసం పది వేలు లంచం అడిగినట్టు ఆరోపించింది. సారంగాపూర్ మండలంలోని పారమూరుకు చెందిన దంపతులకు పెన్షన్ కోసం ఓ వ్యక్తికి రూ.5000 ఇవ్వగా రెండేళ్ల నుంచి పెన్షన్ మంజూరు కాలేదు.నిర్మల్ జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి ఏర్పడ్డ సంఘాలు కొందరు నేతలు సంఘం పేరుతో అమాయక దివ్యాంగులను సంక్షేమ పథకాల పేరుతో అక్రమ వాసులకు పాల్పడుతున్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు ప్రతినెల 3,016 పెన్షన్ ఇవ్వడం దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలైన రేషన్ కార్డులు ఇండ్ల స్థలా లు ఇండ్లు డబుల్ బెడ్ రూములు స్వయం ఉపాధి పథకాలు వినికిడి యంత్రాలు రైస్ సైకి ల్లు చదువుకునే వారికి నగదు ప్రోత్సాహం దివ్యాంగులైన పెళ్లి చేసుకునే వారికి రెండు లక్ష ల ఆర్థిక సాయం. బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ తదిత ర పథకాలను అమలు చేస్తుంది.దివ్యాంగుల చట్టం ప్రకారం ప్రతి పథకంలో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తోంది. దివ్యాంగుల సదర సర్టిఫికెట్ కో సం దివ్యాంగులైన వారు ఆధార్ కార్డుతో మీ సేవ కేంద్రంలో స్లాట్ బుకింగ్ చేసుకొని ఆసుపత్రిలో నిర్వహించే క్యాంపుకు హాజరైతే వైద్యుల పరీక్ష అనంతరం అంగవైకల్యం సర్టిఫికెట్ జారీ అవుతుంది. ఇది ఎవరు పోయిన సాధారణంగా జరిగే కార్యక్రమం. కొందరు సంఘ నాయకులు తాము చెప్తేనే స్లాట్ బుకింగ్ అయితదని డాక్ట ర్ సర్టిఫికెట్ ఇస్తారని పెన్షన్ కూడా ఆన్లైన్లో తాము చెప్పిన పేర్లే ఎంట్రీ అవుతాయని నమ్మబలికి పది వేల నుంచి 15 వేల వరకు వసూలు చేస్తున్నారు. రేషన్ కార్డులు ఇందిరమ్మ స్థలాలు ఉచిత డబ్బులు బెడ్ రూమ్ ప్రభుత్వ దివ్యాంగుల లోన్లు వెనికిడి పరికరా లు రైస్ సైకిల్లు ప్రభుత్వం దివ్యాంగులకు ఏ పథకం అమలు చేయాలని తమ సంఘం సిఫార్సు చేసిన వ్యక్తులకే మంజూరవుతాయని అమాయక దివ్యాంగులను నమ్మించి వారి వద్ద ఆ పనిని బట్టి ఐదు వేల నుంచి 20 వేల వరకు వసూలు చేస్తున్నారు. దివ్యాంగులు కార్యాలను చుట్టూ తిరిగి పరిస్థితి లేకపోవడం తో సంఘాల నేతలకు పనులను అప్పగిస్తున్నారు.కొందరు లీడర్లు అయితే సదరన్ క్యాంపుల్లో వైద్యులు అక్కడ సిబ్బందిపై ఒత్తిడి తెచ్చి తప్పుడు దృవీకరణ పత్రాలు జారీ చేయించి వారి వద్ద నుంచి రూ.30 వేల నుంచి 40,000 వరకు వసూలు చేస్తున్నారని విమర్శలు వినవస్తున్నాయి. అయితే దివ్యాంగులు ప్రభుత్వ నిబంధనల అర్హతలు ఉన్నవా రికి ఎవరి ప్రమేయం లేకుండా ప్రభుత్వ పథకాలు అందుతుండగా వాటిని తామే మం జూరు చేయించామని చెబుతూ మిగతా వారి ని బుట్టలు వేసుకుంటున్నారు.ఒక సంఘం వారితో పని జరగకపోతే మరో సంఘాన్ని ఆశ్రయిస్తున్నారు అక్కడ కూడా ఇదే పరిస్థితి తలుచుతోంది. ఓ మహిళ ప్రభుత్వ పెన్షన్ కో సం దివ్యాంగుల సర్టిఫికెట్ తీసుకున్నందుకు మూడు సంఘాల ముఖ్య నాయకులకు సుమారు రూ.18000 డబ్బులు ఇచ్చిన ఇంతవరకు పని జరగలేదని సమావేశంలోనే ఆవేద న వ్యక్తం చేసింది.ఇదంతా నిర్మల్ జిల్లాలో బహిరంగ గా జరుగుతున్న తతంగం అయినప్పటికీ దివ్యాంగుల వైద్యుల సంక్షేమ శాఖ పట్టించుకోకపోగా, సంఘ నేతలను సమావేశాల్లో కుర్చీలో కూర్చోబెట్టడంపై విమర్శలు వస్తున్నాయి. ప్రతినెలా సమావేశాలు అంటూ సభ్యత్వం పేరుతో కొన్ని సంఘాలు రూ.100 వసూలు చేసి ఆ పైసలను సొంతగా వాడుకుంటున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.నిర్మల్ జిల్లాలో కొన్ని దివ్యాంగుల సంక్షేమ సంఘాల నేతలు అక్రమ వాసులపై ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో జిల్లా అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. దివ్యాంగుల సంక్షేమానికి నిర్మల్ జిల్లా లో జిల్లా వయోవృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ పనిచేస్తుంది.ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే దివ్యాంగులకు ప్రభుత్వ పథకాల అమ ల్లో చైతన్యం కల్పించాలి. సదరం స్లాట్ బుకింగ్ వైద్య పరీక్షల విభాగంలో పారదర్శకత పాటించాలి. సంఘ నేతలు సిఫార్సు చేస్తే వాస్తవాలను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వారికి ఆ పథకం వర్తించే విధంగా చూడాలి.అక్రమల వసూళ్లకు పాల్పడుతున్న నేతలపై ఫిర్యాదు వచ్చిన వెంటనే విచారణ జరిపి ఆధారాలు లభిస్తే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటే మిగతా వారికి భయం ఉంటుంది. సంఘాల నేతల సిఫారసు ఆధారంగా ఇప్పటికే నిర్మల్ జిల్లాలో 10,548 పెన్షన్లలో 2000పైగా సదరం సర్టిఫికెట్లు అర్హత లేకున్నా జారీ చేసినట్టు సంఘ నేతలే పేర్కొంటున్నారు. వీటిపై విచారణ జరిపి తొలగించాలి.

# శివారు ప్రాంతాల్లో కనిపించని హడావిడి

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఎన్నికల కోలాహలం నెలకొనగా మేడ్చల్ జిల్లాలో మాత్రం రాజకీయ నిశ్శబ్దం ఏర్పడింది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో ఆశావహులు ఉత్సాహంగా బరిలో నిలిచి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటుండగా, మేడ్చల్ జిల్లా నాయకులు నిరుత్సాహంతో ఉన్నారు. మేడ్చల్ హైదరాబాదు జిల్లాల్లో పంచాయతీలు లేనందున ఎన్నికల సందడి లేదు. ఎన్నికల నియమావళి కూడా అమలులో లేదు. జిల్లాలో గతంలో 61 గ్రామపంచాయతీలు, ఐదు మండలాలు ఉండేవి.వీటన్నింటినీ సమీప మున్సిపాలిటీలలో విలీనం చేశారు. కొత్తగా మూడు మున్సిపాలిటీలు ఏర్పాటు చేశారు. తాజాగా ఔటర్ రింగ్ రోడ్డు లోపల, ఆనుకుని ఉన్న మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేశారు. దీంతో జిల్లాలోని నిజాంపేట్, బోడుప్పల్, పీర్జాదిగూడ, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లు, మేడ్చల్, గుండ్ల పోచంపల్లి, దుండిగల్, కొంపల్లి, తూముకుంట, దమ్మగూడ, నాగారం, ఘటకేసర్, పోచారం మున్సిపాలిటీలు జిహెచ్ఎంసి లో విలీనమయ్యాయి. కొత్తగా ఏర్పడిన ఎల్లంపేట, అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీలు మాత్రమే మిగిలాయి. రాజకీయ నాయకులుగా ఎదగడానికి వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, పట్టణాలలో కౌన్సిలర్ పదవులు తొలిమెట్టుగా భావిస్తారు. స్థానిక సంస్థల వల్ల అనేకమందికి పదవులు లభిస్తాయి. జి హెచ్ ఎం సి లో మున్సిపాలిటీలు విలీనం వల్ల ఆశావహుల అవకాశాల మీద దెబ్బ పడింది. గతంలో ఒక మునిసిపాలిటీలో 30 వార్డులు ఉండటం వల్ల 30 మందికి పదవులు లభించేవి.అదనంగా కో ఆప్షన్ పదవులు కూడా వచ్చేవి. కానీ గ్రేటర్ హైదరాబాదులో విలీనంతో కేవలం ఇద్దరు ముగ్గురికి మాత్రమే పదవులు వచ్చే అవకాశం ఉంటుంది. కిందిస్థాయి వారికి పదవులు వచ్చే అవకాశం ఉండదు. డబ్బున్న వారికి మాత్రమే పోటీ చేయడానికి అవకాశం దక్కుతుంది. ప్రస్తుత తాజా పరిస్థితుల్లో రాజకీయ నాయకులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు, జిహెచ్ఎంసిలో మున్సిపాలిటీలు విలీనం ఒకేసారి జరగడంతో రాజకీయ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసిలో, మున్సిపాలిటీలలో తమ గ్రామాలను విలీనం చేయకుంటే ప్రస్తుతం తమ గ్రామాలలో కూడా ఎన్నికల సందడి ఉండేదని ఆయా గ్రామాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.పంచాయతీలు, పరిషత్తులు, మున్సిపాలిటీలు రద్దుచేసి తమ అవకాశాలను ప్రభుత్వం దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మారుమూల ప్రాంతాలను జిహెచ్ఎంసిలో విలీనంతో ఒరిగేదేమీ లేదని అంటున్నారు.

## బిల్డప్ బాబాయ్ రేవంత్ రెడ్డి.. ఏం మాట్లాడినా అబద్ధమే

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టాం. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతీరోజు ప్రజల్ని కలుస్తానని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారు.. ఆ తర్వాత వాళ్లు కూడా పత్తా లేరు. ఆ దరఖాస్తులను పట్టించుకున్న నాథుడే లేడు. మేనిఫెస్టోలోని మొదటి కార్యక్రమం, రేవంత్ రెడ్డి మొదటి మాటే తుస్సుమంది. ప్రజా భవన్‌ను జల్సాలకు, విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు. పొద్దుగాల బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు.. మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు.. సాయంత్రం గానా భజానాలు, సంగీత్‌లు, ఎంగేజ్‌మెంట్లు, విందులు వినోదాలు జరుగుతున్నాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన గొడుగు నాగరాజు అనే రైతు తనకు సమస్య ఉందని ప్రజా భవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అతని ఫోన్‌కు సమస్య పరిష్కారం అయిందని మెసేజ్ వచ్చింది.. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు.

కేసీఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చి దిద్దితే, రేవంత్ రెడ్డి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడు. కేసీఆర్ ప్రతి ఊరికి పల్లె దవాఖానాలు, పెద్ద పెద్ద ప్రభుత్వ హాస్పిటళ్లు కడితే, రేవంత్ రెడ్డి ప్రతి ఊరికి ఒక బారు, పబ్ పెట్టుకోమని చెప్తున్నాడు. ఐటీఐకి, ఐఐటీ, ఐఐఐటీకి తేడా కూడా తెలియని మూరు?డు ఈరోజు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడు. కల్యాణలక్ష్మి చెక్కులు తీసుకునేందుకు మహిళలు వారి పిల్లలతో వస్తున్నారు. పెళ్లికి సహాయం చేస్తున్నావా లేక పిల్లల 21వ రోజుకు సహాయం చేస్తున్నావా?. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండింగ్‌లో పెట్టింది. అవినీతి ఎలా చేయాలో కాంగ్రెస్ పాలన చూసి నేర్చుకోవాలి. కరప్షన్ నేర్పడానికి కాలేజీ పెడితే.. తెలంగాణ కాంగ్రెస్ కరప్షన్ పాలనను ఒక సిలబస్ మోడల్‌గా పెట్టొచ్చు. ఫైనాన్స్‌లో బిల్లు రావాలి అంటే 30 శాతం ఇవ్వాలి. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్, ఆర్ఆర్ ట్యాక్స్ తీసుకువచ్చారు. వ్యవస్థీకృత అవినీతికి కాంగ్రెస్ అధిష్టానం బాధ్యత వహించాలి. రెండేండ్లలో నువ్వు జర్నలిస్టులకు చేసింది ఏంది? . ఒక్క అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జర్నలిస్టుల సంక్షేమాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చావా?' అని హరీశ్ రావు దుయ్యబట్టారు.

## తెలంగాణ ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోంది

-మొదటిపేజీ తరువాయి

పారదర్శకమైన ప్రభుత్వం ఉందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వివరించారు.

**ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తున్న తెలంగాణ: కైలాశ్ సత్యార్థి**

తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని నోబెల్ అవార్డు గ్రహీత కైలాశ్ సత్యార్థి తెలిపారు. తెలంగాణ ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో 20 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని చెప్పారు. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని గుర్తు చేశారు. వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. సంస్కృతి,కళలు,టెక్నాలజీ,పరిశ్రమల హబ్‌గా తెలంగాణ ఉందన్నారు. ఐకమత్యంతో పాటు శాంతియుత పరిస్థితులతోనే అభివృద్ధి సాధ్యమని కైలాశ్ సత్యార్థి వివరించారు.


**మంగళవారంతో ముగియనున్న సమ్మిట్..**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం ప్రారంభమైంది. ఈ సమ్మిట్ మంగళవారంతో ముగియనుంది. ఈ సమ్మిట్‌కు సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు కేంద్ర మంత్రులు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తోపాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. దాదాపు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు, అతిథులు ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు. దేశ, విదేశీ ప్రముఖులు ఈ సమ్మిట్‌కు హాజరయిన నేపథ్యంలో భారీగా బందోబస్తును ఏర్పాటు చేశారు.

## శీతాకాల విడిది హైదరాబాద్‌కు రాష్ట్రపతి

**హైదరాబాద్:** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దక్షిణాది శీతాకాల విడిది ఖరారైంది. ఈ నెల 17 నుంచి 22వ తేదీ వరకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ద్రౌపదీ ముర్ము విడిది చేయనున్నారు. సాంప్రదాయంలో భాగంగా ప్రతి సంవత్సరంలో డిసెంబర్ నెలలో శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి హైదరాబాద్‌లో బస చేస్తారు. ఈ మేరకు ఈ సంవత్సరం కూడా షెడ్యూల్‌ను కొనసాగిస్తున్నారు. ఈ ఐదు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి పలు ముఖ్య కార్యక్రమాలలో పాల్గొంటారు. డిసెంబర్ 21న రాష్ట్రపతి వివిధ వర్గాల ప్రతినిధులతో సమావేశం అవుతారు. ఈ సమావేశం అనంతరం నిర్వహించే తేనీటి విందులో ఆమె పాల్గొంటారు. చివరగా, డిసెంబర్ 22న ఉదయం ఆమె హైదరాబాద్ నుంచి తిరిగి ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు.

## వెన్యూకు ట్రంప్ పేరు




**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' సందర్భంగా హైదరాబాద్‌లోని కీలక రోడ్లకు ప్రముఖుల పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఫ్యూచర్ సిటీ ప్రధాన రహదారికి రతన్ టాటా పేరు, యూఎస్ కాన్సులేట్ రోడ్డుకు 'ప్రెసిడెంట్ ట్రంప్ ఎవెన్యూ'గా నామకరణం చేయనున్నారు. అలాగే.. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాల పేర్లతోనూ జంక్షన్లకు పేర్లు పెడతారు. ఈ సందర్భంగా చార్మినార్, కాచిగూడ రైల్వే స్టేషన్‌పై ప్రత్యేక లైటింగ్ ప్రొజెక్షన్ ఏర్పాటు చేసి తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించనున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నేపథ్యంలో మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ ప్రముఖులు, పెట్టుబడిదారులను ఆకర్షించే విధంగా.. హైదరాబాద్‌లోని కీలకమైన రహదారులకు ప్రఖ్యాత వ్యక్తులు, సంస్థల పేర్లు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా తెలంగాణను ప్రపంచ పటంలో నిలబెట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.హైదరాబాద్‌ను ప్రపంచంతో అనుసంధానించే క్రమంలో... వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన ప్రముఖుల పేర్లను రోడ్లకు పెట్టడం ద్వారా వారి కృషిని గౌరవించడంతో పాటు.. నగరానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఫ్యూచర్ సిటీ లోని ప్రధాన రహదారికి ప్రముఖ పారిశ్రామికవేత్త, దార్శనికుడు రతన్ టాటా పేరు పెట్టాలని నిర్ణయించారు. ఇది దేశ ఆర్థికాభివృద్ధికి ఆయన చేసిన సేవలకు నివాళిగా నిలుస్తుంది.అమెరికా దేశానికి చెందిన ప్రముఖులను గౌరవించే విధంగా.. యూఎస్ కాన్సులేట్ వెళ్లే రహదారికి 'ప్రెసిడెంట్ ట్రంప్ ఎవెన్యూ'గా నామకరణం చేయనున్నారు. నగరంలో సాంకేతిక రంగానికి ఉన్న ప్రాధాన్యతను చాటి చెప్పేలా మరికొన్ని కీలక ప్రాంతాలకు ప్రముఖ టెక్నాలజీ సంస్థల పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఇందులో గూగుల్ స్ట్రీట్, మైక్రోసాఫ్ట్ , విప్రో జంక్షన్ల పేర్లు ప్రముఖంగా ఉన్నాయి. ఈ పేర్లకు సంబంధించి అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర విదేశాంగ శాఖకు , అమెరికా రాయబార కార్యాలయానికి త్వరలో లేఖ రాయనుంది.గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచం నలుమూలల నుంచి రానున్న అతిథులను ఆకట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ప్రతి అంశంలోనూ తెలంగాణ సాంస్కృతిక వైభవం కనిపించేలా ప్రణాళికలు రచించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చారిత్రక చిహ్నాలైన చార్మినార్ , కాచిగూడ రైల్వే స్టేషన్ భవనంపై ప్రత్యేక లైటింగ్ ప్రొజెక్షన్ ఏర్పాటు చేసి.. రాష్ట్ర గొప్ప సంస్కృతిని అతిథులకు చూపించనున్నారు.సచివాలయం వద్ద అద్భుతమైన త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్ ద్వారా రాష్ట్రం సాధించిన అభివృద్ధి తీరు, భవిష్యత్ లక్ష్యాలను ఆకర్షణీయంగా ప్రదర్శించనున్నారు. 'రైజింగ్ తెలంగాణ – 2047' లక్ష్యాలు అందరికీ అర్థమయ్యే రీతిలో ఈ డిస్‌ప్లేలు ఉండనున్నాయి

# మోసపోతే గోసా పడతాం అని కేసీఆర్ చెప్పినట్టే జరుగుతుంది

**కాంగ్రెస్ పార్టీతో కష్టాలు తప్పవు**
**ఓడిపోగానే పారిపోయిన వేక్తికి మాట్లాడే హక్కు లేదు**
**కానుకయ్య ను సర్పంచిగా గెలిపించండి భీంపల్లి, అభివృద్ధి నా బాధ్యత**
**5 సంవత్సరాలు ఎంపీటీసీగా, మరో, ఐదు సంవత్సరాలు సర్పంచ్ గా ఊరిని అభివృద్ధి పథంలో నడిపించిన కనుకయ్య**





**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ. మోసపోతే గోసపడతామని కెసిఆర్ చెప్పిన విధంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన నడుస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గం లోని కమలాపూర్ మండలం భీంపల్లి, గ్రామ లో సర్పంచ్ అభ్యర్థి జవాజీ కానుకయ్య ఎన్నిక ప్రచారం లో ఆయన మాట్లాడారు. నేను ఈ ప్రాంతం నాయకుడినే అని చెప్పుకునే ఒక ప్రజా ప్రతినిధి ఒక్కసారి ఈ ప్రాంతంలో ఓడిపోగానే వేరే ప్రాంతాల నుంచి పోటీ చేసేందుకు వెళ్లాడని, నేను ఈ ప్రాంతాన్ని పట్టుకొని ప్రజా సమస్యలపై పోరాటం చేసిన వ్యక్తిని అని అన్నారు. వేరే ప్రాంతం నుంచి వచ్చి ఎన్నికల కోసం మీ నాయకున్ని అని చెబితే ప్రజలు నమ్మకూడదని అన్నారు కాంగ్రెస్ పార్టీ అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర ప్రజలకు కష్టాలు తప్ప లేదని అన్నారు. కెసిఆర్ ముఖ్యమ త్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలుచేసి అభివృద్ధి వైపు నడిపించారని అన్నారు. ముఖ్యంగా రైతులకు రైతుబంధు రైతు బీమా లాంటి వాటితో పాటు ఉచిత కరెంటు ఇచ్చి దేశానికి అన్నం పెట్టే విధంగా రైతును రాజు చేశాడని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాలన్నీ నిలుపుదల చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలే ఇప్పటికి నడుస్తున్నాయని అన్నారు. కళ్యాణ్ లక్ష్మి లక్ష 116 లతోపాటు తులం బంగారం ఇస్తానని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం కూడా క్యూ లైన్లు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మహిళలకు 2500, గ్యాస్ పై 500 సబ్సిడీ, వికలాంగులకు 6000, వృద్ధులకు 4000 ఇస్తానని హాలో మోసపూరితమైన హామీలతో అధికారంలోకి వచ్చి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. భీంపల్లి, కానుకయ్య, ని, సర్పంచ్ గా, గెలిపిస్తే భీంపల్లి ని మరింత అభివృద్ధి చేస్తానని, హామీ ఇచ్చారు. అభివృద్ధి జరగాలంటే టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.


## లయన్స్ క్లబ్ అఫ్ జనగామ అద్వర్యం లో రక్తదాన శిభిరం



**సామాన్యుడి అస్త్రం జనగామ** లయన్స్ క్లబ్ అఫ్ జనగామ మిలీనియం మరియు రెడ్ క్రాస్ సొసైటీ అద్వర్యం లో క్లబ్ అధ్యక్షుడు మరియు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యుడు లయన్ బండ బిక్షపతి అధ్యక్షతన స్థానిక వీవర్స్ కాలనీ లోని ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో రక్తదాన శిభిరం నిర్వహించి 15 యూనిట్ల సేకరించి ఆరోగ్య బ్లడ్ బ్యాంకు హైదరాబాద్ కు పంపించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పూర్వ రీజియన్ ఛైర్మెన్ శ్రీరామ్ శ్రీనివాస్ పాల్గొని అయ్యప్ప స్వామి దీక్షలో వుండి రక్తదానమ్ చేసిన అయ్యప్పలను అభినందిస్తూ రక్తదానం నిజంగా ఒక వీరోచిత చర్య, దీనిని తరచుగా జీవిత బహుమతిగా అభివర్ణిస్తారు. రక్తం మనల్ని సజీవంగా ఉంచే ఒక ముఖ్యమైన అంశం, మరియు అత్యవసర సమయాల్లో లేదా తీవ్రమైన ఆరోగ్య పరిస్థితులలో, రక్తం అవసరం చాలా ముఖ్యం అని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో కోశాధికారి దాసరి సుమన్, బొంతపల్లి నాగరాజు పాల్గొనగా అయ్యప్ప స్వాములు బేతి రాజు, బంతిని కిశోర్, ఆడెపు ఉత్తమ్ , సిహెచ్ . వినోద్ , మాచర్ల స్వామి, వంగ యుగేందర్, గౌనె నరేందర్. కొంగరి మురళి, బిర్రు రవి, పళ్ళ కమల్ , ఎన్. రాజు, వై. వెంకటేష్ , గుర్రం ఉప్పెందర్ , గజ్జెల వేంకటేష్, జి. ఉమేష్ రక్తదానం చేయగా బ్లడ్ బ్యాంకు సిబ్బంది వేణు, వెంకట్ కాలనీ వాసులు పాల్గొన్నారు. ఇట్లు బండ బిక్షపతి అధ్యక్షుడు లయన్స్ క్లబ్ అఫ్ జనగామ మిలీనియం

## మన్యం బిడ్డకు సత్కారం

**జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** పాడేరు, డిసెంబర్ 8: అంతర్జాతీయ అండర్ 19 క్రికెట్ టి20 ప్రపంచ కప్ 2025 విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన మన్యం బిడ్డ పాంగి కరుణాకుమారి నీ సోమవారం కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ దుస్సాలువా కప్పి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా వంట్లమామిడి గ్రామానికి చెందిన పీవీటీజి కుటుంబంలో పుట్టి అంతర్జాతీయ స్థాయిలో రాణించి కప్పు గెలిచేందుకు కీలక పాత్ర పోషించడం నిజంగా చాలా ఆనందకరమైన విషయం అని ఈ గెలుపు అల్లూరి జిల్లాకు గర్వకారణం అని అన్నారు. పాంగీకరణకుమారి కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వానికి లేఖ పంపించామని తెలియజేశారు. పిఎం జన్మన్ పథకం ద్వారా ఇల్లు మంజూరు చేస్తామని అలాగే ఆమె చదువుకునేందుకు కూడా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పాంగీ కరణకుమారి బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి కే ప్రసాద్, పాంగి కరణకుమారి తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ బొజ్జి రెడ్డి ను సాల్వాతో సత్కరించిన జనసేన నాయకులు



**సామాన్యుడి అస్త్రం రంపచోడవరం :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి వారిని ఆత్మీయ సత్కారం చేసిన నియోజకవర్గ జనసేన నాయకులు రంపచోడవరం నియోజకవర్గం జనసేన ఆర్పీ కళ్యాణమండపం నందు జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కాకి స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి త్వరలో మంగళ గిరి పార్టీ ఆఫీస్ నందు జరిగే జనవాని కార్యక్రమంలో మన నియోజకవర్గ పరిధిలోని ఉన్న సమస్యలు తెలిజేయలని కోరారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం మండల అధ్యక్షులు పీఆర్పీ శ్రీను గంగవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కుంజం సిద్దు, దేవీపట్నం మండల అధ్యక్షులు చారపు వెంకట రాయుడు, చింతూరు మడివి రాజు, వై.రామవరం నాయకులు కృష్ణ రెడ్డి, రాజు, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు రాజెంద్ర, నియోజకవర్గ వీర మహిళలు పండా వరలక్ష్మి, విశాలాక్షి, అరుణ, నియోజకవర్గ నాయకులు రాగల సురేష్, విశ్వనాధ్, సాయి, రవి, దొర బాబు, శ్రీనివాస్ దొర, సందీప్ బి.దుర్గ ప్రసాద్, సురేష్, పోతురాజు, భారీ ఎత్తున జనసేన నాయకులు హాజరయ్యారు.

# కొంతిలి గ్రామంలో విషాదం





**తీవ్ర అనారోగ్యంతో బాలకృష్ణ మృతి నలుగురు చిన్నారులకు తండ్రి నష్టం, గ్రామం అంతా కన్నీటి వాతావరణం**
**నాలుగు చిన్నారి హృదయాల్లో శాశ్వత ఖాళీ**
**కొంతిలిలో తండ్రి మరణం**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం కొంతిలి గ్రామంలో ఘోర విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన దూరు బాలకృష్ణ (39) ఆఖరికి చికిత్సకు స్పందించక మృతిచెందారు. గత కొన్నేళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఇటీవల టైఫాయిడ్, పచ్చకామెర్లు ,తీవ్రస్థాయికి చేరడంతో విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కె.జి.హెచ్) లో చేరి చికిత్స పొందుతూ నిన్న రాత్రి ప్రాణాలు విడిచారు. గ్రామం షాక్‌లో కుటుంబం సంభ్రమాశ్చర్యంలో మరణవార్త వెలువంగానే గ్రామమంతా విషాద ఛాయలు వ్యాపించాయి. నిత్యం కష్టపడి తన కుటుంబాన్ని నిలబెట్టాలనే తపనతో పనిచేసే బాలకృష్ణ ఆకస్మిక మరణం గ్రామస్థులను వేదనలో ముంచెత్తింది. నలుగురు ఆడపిల్లలకు తండ్రి అయిన ఆయన మరణంతో కుటుంబం పూర్తిగా విచ్ఛిన్నమైంది. చిన్నారులు "నాన్న ఎక్కడివయ్యా?" అని విలపిస్తుండగా, చూసిన ప్రతి ఒక్కరి హృదయం పగిలిపోయింది. భార్య ఆవేదనలో మాటలు రాని స్థితికి చేరింది. ప్రజాప్రతినిధుల పరామర్శ ఇది తెలుసుకున్న అరకు ఎమ్మెల్యే రేగం, మత్స్యలింగం, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కోడా మహేష్ హుకుంపేట వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి అనిల్, హుకుంపేట పంచాయతీ, సర్పంచ్, పూర్ణిమ, రాష్ట్ర వైసీపీ ఎస్ టి, సెల్, కార్యదర్శి సురేష్, వెంటనే కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామ పంచాయతీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంత్యక్రియలను ఘనంగా నిర్వహించారు. వందలాది మంది నివాళులు జనసందోహంగా మారిన కొంతిలి బాలకృష్ణ మృతి వార్త తక్షణమే పక్క గ్రామాలకు చేరడంతో పెద్ద ఎత్తున ప్రజలు కొంతిలికి తరలివచ్చారు. అంత్యక్రియలు జరుగుతున్న ప్రాంతం జనసందోహంతో నిండిపోయింది. పలువురు ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు, గ్రామ పెద్దలు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ పుష్పాంజలి అర్పించారు. భవిష్యత్తుపై ఆందోళన సమాజం అండగా నిలవాలని విజ్ఞప్తి వయస్సులో చిన్నవయసు గల నలుగురు ఆడపిల్లలకు తండ్రి ఆకస్మికంగా కోల్పోవడం పెనుదెబ్బగా మారింది. ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉన్న కుటుంబానికి సమాజం, ప్రభుత్వం ముందుకు రావాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. "ఇలాంటి కుటుంబాలకు అత్యవసర సహాయం అందితేనే పిల్లల భవిష్యత్తు కాపాడగలం" అని పలువురు వేదన వ్యక్తం చేశారు. మంచి మనసులకు పిలుపు చిన్నారుల భవిష్యత్తు కోసం సహాయం చేయాలనే వారి కోసం గ్రామస్థులు ప్రత్యేకంగా ముందుకు వచ్చి సహాయ కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. దూరు బాలకృష్ణ మరణం కొంతిలి గ్రామానికే కాకుండా మొత్తం ప్రాంతానికి ఒక శోకసంద్రం. కుటుంబం నిలబడేందుకు సమాజం అండగా ఉండాలి అన్న అభిప్రాయం ప్రతి ఒక్కరిలో వ్యక్తమవుతోంది.

# ఆదివాసి విలేకరుల సంక్షేమ సేవా సంఘం

**అల్లూరి జిల్లాలో నూతన కార్యవర్గ భరివాహన బాధ్యతలు - అధ్యక్షుడిగా టి.మహేష్‌లి**
**కార్యదర్శిగా - కె.కృష్ణ ౦ రెండోసారి ఏకగ్రీవ ఎన్నిక**




**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి జిల్లా పాడేరు ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు లోని ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం జిల్లా కార్యాలయంలో మంగళవారం నూతన కార్యవర్గ ఎన్నికలు జరుగాయి. సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో కీలక పోస్టులకు ఎన్నికలు పూర్తయ్యాయి. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం సంఘ గౌరవ అధ్యక్షులుగా గండేరు పారిజాతం బాధ్యతలు స్వీకరించగా, అధ్యక్షుడిగా తాంగుల మహేశ్వరరావు (టి. మహేష్), కార్యదర్శిగా కొర్రా కృష్ణారావు (కె. కృష్ణ) రెండోసారి వరుసగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా, కోశాధికారిగా పాంగి రాంబాబు ఉపాధ్యక్షులుగా పండు నాయక్ ఎన్నికయ్యారు. "ఆదివాసి పాత్రికేయుల అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం" ౦ నూతన నాయకత్వం ఎన్నికల అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ... "సంఘ సభ్యులు మా మీద ఉంచిన విశ్వాసం మా బాధ్యతను మరింతగా పెంచింది. ఆదివాసి విలేకరుల పరిరక్షణ, సంక్షేమం, హక్కుల సాధన కోసం అంతకంటే బలంగా కృషి చేస్తాం" అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో కూడా త్వరలోనే నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేసి, పాత్రికేయులు ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై దృష్టి సారిస్తామని తెలిపారు. ముఖ్యంగా: ఇళ్ల స్థలాల సమస్య ఫీల్డ్‌లో పని చేసే జర్నలిస్టులకు భద్రతా అంశాలు గిరిజన ప్రాంతాల్లో సమాచార ప్రాప్యత కష్టాల పరిష్కారం సంఘ బలోపేతం మరియు విస్తరణ వీటి కోసం సమిష్టిగా పనిచేస్తామని నూతన నాయకత్వం స్పష్టం చేసింది. సంఘ అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం "పర్వత అడవి ప్రాంతాల్లో పనిచేస్తున్న ఆదివాసి విలేకరుల వృత్తి భద్రత, సంక్షేమం, శిక్షణ వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుంటాం. సంఘం బలోపేతానికి ప్రతి సభ్యుడి సహకారం అవసరం" అని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు కార్యక్రమంలో శ్రీరామ్, రాజారావు, కోటి బాబు, హర్ష జనపరెడ్డి, దిలీప్ కుమార్, కేశవ్ పడాల్, శ్రావణ్ కుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం జనగామ** కొయ్యడ ఎల్లయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కొయ్యడ రవి, కవిత, వైష్ణవి ,నాని, మాతా శిశు ఆసుపత్రి వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఘనంగా కొయ్యడ ఎల్లయ్య ని స్మరించుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను ముందు నడిపిస్తూ ఈరోజు తన తండ్రి జ్ఞాపకార్థం మహా అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించిన కొయ్యడ రవి కుటుంబాన్ని అభినందించారు ప్రతి ఒక్కరూ భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా నిరాశలకు అనాధలకు నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలని ప్రతి ఒక్కరు వారి వారి గ్రామస్థాయి పట్టణస్థాయి నియోజవర్గ స్థాయిలో యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై సందర్భంగా మహా అన్న సమర్పణ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు బింగి నరసింహులు, ఎండి అప్రోచ్, ఎండి యాకూబ్,గునిగంటి నర్సింగరావు, సాయి కిరణ్, ఉల్లెంగుల మని, పల్లె హరీష్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## జనగామ అమ్మ క్యాంటీన్



**సామాన్యుడి అస్త్రం జనగామ** గబ్బెట నాని జ్ఞాపకార్థం తల్లిదండ్రులు గబ్బెట శ్రీనివాస్ స్వాతి జనగామ జిల్లా ఆసుపత్రి యందు వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా సమర్పణ చేసి ఘనంగా తమ కుమారుని స్మరించుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ఈరోజు మహా అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించిన గబ్బెట శ్రీనివాస్ స్వాతి కి ధన్యవాదాలు తెలియజేశారు ప్రజలు యువత సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి జరుపుకోవాలని భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా చేసే సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, బింగి నరసింహులు, ఎండి అప్రోచ్, ఎండి యాకూబ్, గునిగంటి నర్సింగరావు, ఉల్లెంగుల మణీ, పల్లె హరీష్, కోయాడ విశ్వ గోల్కొండ శ్రీను ,తదితరులు పాల్గొన్నారు

## నిజామాబాద్ స్టాపర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



**సామాన్యుడి అస్త్రం నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ స్టాపర్స్ అసోసియేషన్ అత్యవసర సమావేశం ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ అధ్యక్షతన ఆదివారం ఆర్ అండ్ బి అతిధి గృహంలో జరిగింది. ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చించడం జరిగింది. కమిటీ మార్పు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ మేరకు మెజార్టీ సభ్యుల నిర్ణయం మేరకు అసోసియేషన్ అధ్యక్షులుగా గుండాజీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా షేక్ హైమాద్, కోశాధికారిగా కిషోర్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా హరికృష్ణ, ఉపాధ్యక్షులుగా సదానంద్, కొక్కు రవికుమార్, జాయింట్ సెక్రెటరీగా కొట్టూరి ప్రమోద్ ,గౌరవ అధ్యక్షులుగా కొట్టూరు శ్రీనివాస్, సలహాదారులుగా మల్లెపూల నరసయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఏడాది కాలం పాటు కొనసాగుతుందని కమిటీ నిర్ణయం తీసుకుంది. అనంతరం నూతన కమిటీని అసోసియేషన్ సభ్యులు శాలువాలు, పూలదండలతో సన్మానం చేసి అభినందించారు. ఈ సమావేశంలో బ్యాగరి శ్రీనివాస్, తంగేళ్ల ప్రకాష్, రోడ్ల శ్రీనివాస్ రెడ్డి, మల్లెపూల నవీన్ లు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ మరియు యాంటీ కరప్షన్ జిల్లా నూతన కార్యవర్గం

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :హుకుంపేట, డిసెంబర్ 8,ప్రభాత వార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా హ్యూమన్ రైట్స్ మరియు యాంటీ కరప్షన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింద ని రాష్ట్ర అధ్యక్షులు తర్మంగి మత్య రాజు తెలిపారు. గుంటూరు లో బయ్యరునేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఏ ఎస్ ఆర్ నూతన కార్యవర్గ ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులుగా కె గణపతి ఎన్నిక కాగా వి. ఈశ్వరరావు జనరల్ సెక్రెటరీగా ఎన్నికయ్యారు. అలాగే అరకు నియోజకవర్గం అధ్యక్షులుగా కీముడు గణేశ్వరరావు ఎన్నిక కాగా ఆరుకు నియోజకవర్గ జనరల్ సెక్రెటరీగావి, వెంకటరమణ ఎన్నికయ్యారు. పాడేరు నియోజకవర్గం చైర్మెన్ గా, ఎల్. రామకృష్ణ , ముంచంగిపుట్టు మండల అధ్యక్షులుగాకె. నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కె, చంద్రబాబు, హుకుంపేట మండల అధ్యక్షులుగా టి, సురేష్, జి, మాడుగుల మండల అధ్యక్షులుగా జి, పెద్దబ్బాయి,



అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కులు అంటే పుస్తకంలో వాడే మాటలు కాదని ప్రతి పేదవాడు కన్నీళ్లు లొదాగి ఉన్న న్యాయం కోసం పొరాడె తపన అని వారికోసం నిరంతరం చేయూతను అందిస్తూ వెన్నుదన్నుగా ఉండే హ్యూమన్ రైట్స్ ను ఆదరించి న్యాయం పొందాలని కోరారు. మానవ



హక్కులను కాపాడుట కోసం జిల్లా ఎన్నిక నూతన కార్యవర్గ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కమిటీ ద్వారా ప్రజలు తమ హక్కులు కు భంగం కలిగినట్లయితే తప్పక సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇన్ రామకృష్ణ, రాష్ట్ర జనరల్ సెక్రటరీ చల్లంగి సూర్యనారాయణ, తరలు పాల్గొన్నారు.

# ప్రజల చూపు ఎం.ఐ.ఎం పార్టీ వైపు

**కోరుట్ల మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తన సత్తా చూపి బోతుంది**

**ఎంఐఎం పార్టీ ఉమ్మడి జిల్లా కరీంనగర్ అధ్యక్షులుసయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**

**కోరుట్ల :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ తన సత్తాను చూపబోతుంది, ఎంఐఎం పార్టీ నాయకులు చేస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలు ఆకర్షితులైప్రజలు భారీ సంఖ్యలో ఎంఐఎం పార్టీలో చేరుతున్నారని, నేడు ప్రజలు చూపు ఎంఐఎం పార్టీ వైపు ఉందని ఎంఐఎం పార్టీ ఉమ్మడి జిల్లా కరీంనగర్ అధ్యక్షులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు.సోమవారంకోరుట్ల పట్టణంలోని 19వ వార్డు ప్రజా సేవకుడు అబ్దుల్ రషీద్ (ఎన్ఆర్ఐ) ఎంఐఎం పార్టీలో చేరారు . ఈసందర్భంగా ఆయన ను ఖండువ కప్పి పార్టీలో స్వాగతిం చారు .అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్మాట్లాడుతూ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ పట్టణంలోని అన్ని వార్డులలో తమ అభ్యర్థులను బరిలోకి దింపుతున్నట్లు ఆయన తెలిపారు.దీని కొసం ఎంఐఎం పార్టీ నాయకులు అందరూ ఇప్పటినుండే తమ తమ వార్డులలో ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరుంటూ వారి యొక్క కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ వార్డులలో వీధిలలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న దాని పరిష్కారం కొరకు కృషి చేయాలన్నారు .అలాగే మున్సిపల్ కి సంబంధించిన సమస్యలను ప్రజల దగ్గరుండి తెలుసుకొని మున్సిపల్ అధికారులు చేత ఆ పనులను సక్రమంగా చేయుటకు చర్యలు చేపట్టాలని ఆయన నాయకులు ఆదేశించారు .అలాగే అబ్దుల్




రషీద్ వార్డ్ నెంబర్ 19 లో ప్రజాసేవ కార్యక్రమాల్లో ఎప్పుడు ముందు ఉంటారని వారి సేవలు వార్డులో చాలా ఉన్నాయని ప్రజలందరూ ఏ సమస్య వచ్చిన ఆయనకి సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో కోరుట్ల,మెట్ పల్లి ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రఫీ, మొహమ్మద్ అఖిల్ మోహియోద్దీన్,కార్యదర్శి అబ్దుల్ వాజిద్, నాయకులు మొహమ్మద్ అబ్దుల్ రహీం, మహమ్మద్ నిజాముద్దీన్, సురేష్, ఖలీమ్ సహాయ కార్యదర్శి అబ్దుల్ హఫీజ్ ఖురేషి, యూత్ ఐకాన్ మొహమ్మద్ సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలను నిస్పక్షపాతంగా, ప్రశాంతంగా నిర్వహించాలి

గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా ప్రతి ఒక్కరు పనిచేయాలని జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్ ఎస్, చౌహ న్ ఐపీఎస్.మూడు విడుతలుగా జరుగుతున్న గ్రామపంచా యతీ ఎన్నికల సందర్భంగా సోమవారం రోజు వనపర్తి జిల్లాఎస్పీ, ఏ ఆర్ అదనపు ఎస్పీ, డిఎస్పీలు, సీఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లలతో జోగులంబ జోన్ డిఐజి కార్యాలయంలో డీఐజీ ఎల్ఎస్, చౌహన్ ఐపీఎస్. సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిఐజి మాట్లాడుతూ... ప్రజలకు ప్రశాంతమైన వాతావరణంలో, నిష్పక్షపాతంగా ఎన్నికల నియమాలని కచ్చితంగా అమలు చేయాలని జిల్లా సరిహద్దుతో ఉన్న నేపథ్యంలో అక్రమ రవాణా జరగకుండా చెక్పోస్ట్ ద్వారా అడ్డుకోవాలని తెలిపారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా సమస్యాత్మక ప్రాంతాల నందు ఎక్కువ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. ఎన్నికల విధులలో సాయిద సిబ్బందిని సక్రమంగా వినియోగించు కోవాలన్నారు. ఎన్నికలలో సమస్యలను సృష్టించే వారిని బైండోవర్ చేస్తూ ఉండాలి అన్నారు, ప్రజలలో నమ్మకం పెంచేందుకు మరియు ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలలో పోలీసులు పట్ల ధైర్యం నింపాలన్నారు. సున్నితమైన ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలలో పోలీసులు పట్ల నమ్మక పెంచాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 30 పోలీస్




యాక్ట్ అమలు చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శిస్తూ ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అలాంటి ఆవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పర్యవేక్షించాలి అని తెలిపారు. ఎన్నికల పూర్తయిన సందర్భంగా విజయోత్సవ ర్యాలీలు జరగకుండా పర్యవేక్షించాలి అన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాలను సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. విడిసి ఆలాగడాలను అరికట్టాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ఇలాంటి శాంతిభద్రతల సమస్యలు సమస్యలు తలెత్తకుండా రూట్ మొబైల్ లను ఏర్పాటు చేయాలన్నారు. సరిహద్దు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి, మద్యం అక్రమ రవాణాలను అడ్డుకోవాలన్నారు. గ్రామాలలో ఎన్నికలు నిర్వహించకుండా వేలం పాటలు వేసే వారిపై చర్యలు చేపట్టాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల ఎక్కువ సిబ్బందిని కేటాయించాలని తెలిపారు. ఎన్నికలలో ఇబ్బందులు కలిగించే వారిని బైండోవర్ చేస్తూ కట్టడం చేయాలన్నారు. సెల్ఫోన్ నెట్వర్క్ లేని సందర్భంలో విహెచ్ఎఫ్ సెట్ ద్వారా కమ్యూనికేషన్ వ్యవస్థను నిర్మించాలని తెలిపారు. పోలీస్టేషన్ల వారిగా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని గ్రామాలలో జరుగుతున్న విషయాలను తెలుసుకోవాలని తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న సందర్భంలో పెట్రోలింగ్ చేస్తూ ఉండాలని తెలిపారు. పోలీసు సిబ్బంది ప్రత్యక్ష పరీక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని, ఎన్నికలు ప్రభావితం చేసేలా ఎలాంటి చర్యలు చేపట్టకూడదు అని తెలిపారు. ప్రతీ ఒక్కరూ వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయ బ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే వాతావరణాన్ని కల్పించడం పోలీసుశాఖ ప్రధాన బాధ్యతని అన్నారు.ఈ సమావేశంలో వనపర్తి జిల్లా ఎస్పీ, సునిత రెడ్డి, ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి, బాలాజీ నాయక్ వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూరుసీఐ, శివకుమార్ జిల్లా పోలీసు అధికారులు సిఐలు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో వసతులు పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల :** గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల పోలింగ్ కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సోమవారం పరిశీలించారు.ఆయా కేంద్రాల్లో కల్పించిన వసతులపై ఆరా తీసి, అధికారులకు సూచనలు చేశారు. పోలింగ్, కౌంటింగ్ కు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం, వసతుల తీరును అడిగి తెలుసుకున్నారు వేములవాడ అర్బన్ ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని తనిఖీ చేశారు కేంద్రంలో కల్పించిన సౌకర్యాలు, ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి ఇంచార్జి కలెక్టర్ తెలుసుకున్నారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలనవేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ధాన్యం నిలువలు పరిశీలించి, సేకరణ, తరలింపు గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ట్యాబ్ ఎంట్రీ, తదితర అంశాలపై ఆరా తీశారు. పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ రాధాబాయి,



తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు ఎంపీడీఓలు శ్రీనివాస్, కీర్తన తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

ఎన్నికల ప్రక్రియ పై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

జెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి



**కోరుట్ల :** గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలని,ఎన్నికల ప్రక్రియ పై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలనిజెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి సూచించారు.సోమవారం మల్లాపూర్ మండలం లో జెడ్పి సిఈవో బి. గౌతమ్ రెడ్డి ఆద్వర్యంలో ఆర్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ సందర్భంగా జెడ్పిసి ఈవో మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు చాలా ముఖ్యమైన అంశమని,ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత మండల తహసిల్దార్లను సంప్రదించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రతి చిన్న అంశాన్ని,అనుమానాలను శిక్షణ లో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని సూచించారు. ట్రైనింగ్ హాల్ నుంచి పూర్తి అవగాహనతో బయటకు వెళ్లాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమవాళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పి డిప్యూటీ సిఈవో పి. నరేష్, ఎంపిడివో శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

**లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్**



**జగిత్యాల :** ఎన్నికల్లో విధులను సమర్థవంతంగా నిర్వహించాలని లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అధికారులకు సూచించారు. పోలింగ్ ప్రక్రియలో పీవోలు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. సోమవారం రోజున సారంగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు అధికారులు చేరుకోవాలని సూచించారు. చెక్ లిస్ట్కు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించుకోవాలన్నారు. సీటింగ్ అరెంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాల న్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ఓటరు ఓటు వేయవచ్చని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క “బ్యాలెట్ పత్రం” కూడా బయటకు వెళ్లకూడదన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలకు అవసరమైన సామాగ్రిని పోలింగ్ కేంద్రానికి తీసుకువచ్చి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించి తిరిగి వాటిని స్ట్రాంగ్ రూమ్కు చేర్చడం వరకు ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత అని, వీరికి సహాయ ప్రిసైడింగ్ అధికారులు అవసరమైన చోట సహాయం అందిస్తారని, పోలింగ్ స్టేషన్లో జరిగే అన్ని కార్యక్రమాలు వీరి పర్యవేక్షణలోనే జరుగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో జిల్లా నోడల్ అధికారి రవి కుమార్, ఎంపీడీఓ సలీం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మాలల క్రైస్తవ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులుగా ప్రవీణ్



**జగిత్యాల :** భారత జాతీయ మాలల క్రైస్తవ ఐక్యవేదిక జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా ముద్దమల్ల ప్రవీణ్ ను నియమించారు. సోమవారం జగిత్యాల లో జాతీయ మాలల ఐక్య వేదిక సమావేశం అధ్యక్షులు మ్యాదరి శ్రీహరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు హాజరుకాగా ఇదే వేదికగా జాతీయ మాలల క్రైస్తవ ఐక్య వేదిక అధ్యక్షులుగా ముద్దమల్ల ప్రవీణ్ ను నియమించారు. అనంతరం మాలల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు శ్రీహరి మాట్లాడుతూ కుల సంఘాల్లో ఐక్యత లేకుంటే మనుగడ సాధించడం కష్టమన్నారు. తన నియామకానికి కృషి చేసిన మ్యాదరి శ్రీహరికి, రాష్ట్ర నాయకులకు ప్రవీణ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కుల సంఘ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేస్తానని ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సాల్మన్ సురేందర్, ప్రసన్న కుమార్, బాబు తదితరులున్నారు.

## స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల కోసం ఫ్లాగ్ మార్చ్

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలి.**



**జగిత్యాల :** ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలని జగిత్యాల రూరల్ సి.ఐ సుధాకర్ అన్నారు.సర్పంచ్ ఎన్నికల నేపథ్యం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాబితా పూర్ గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ సుధాకర్ మాట్లాడుతూ. ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందిం చడానికి ఒక ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుత గా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో ఎస్.ఐ లు ఉమా సాగర్ ,గీత ,సుధీర్ రావు , రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంపాదకీయం

# వెనుజువెలా ధ్వంసంమే అమెరికా ధ్యేయం

వెనుకబడిన, బలహీనమైన చిన్న దేశాలను, ఆ దేశాల ప్రభుత్వాలను ఆయుధ బలంతో తన చెప్పుచేతుల్లో పెట్టుకోవడం, తన మాటవినని ప్రభుత్వాలు కూలిపోయేలా చేయడం, అది సాధ్యంకాకపోతే దురాక్రమణ, యుద్ధం ద్వారా తన కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, తద్వారా ఆ దేశాల సహజ వనరులను తరలించుకుపోవడం అమెరికా సామ్రాజ్యవాదం అవలంబిస్తున్న విధానంగా ఉంది. నేడు వెనిజువెలాపై దాని యుద్ధ సన్నాహాలు ఆ విధానంలో భాగమే. దక్షిణ అమెరికా దేశమైన వెనిజువెలాపై దాడి చేయడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కరేబియన్ దీవులకు 8 వార్ షిప్‌లతో పాటు అతిపెద్ద విమాన వాహక నౌకను, క్షిపణులు మొదలైన ఆయుధ సామాగ్రితోపాటు 10 వేలమంది సైనికులతో కరేబియన్ సముద్రంలోకి ట్రంప్ పంపాడు. వీరిలో 22వ మెరైన్ యూనిట్ కమాండోలు 2,200 మంది ఉన్నారు. ఇది ఇలా ఉండగా 2-9-20 25న వెనిజువెలా నుంచి పోతున్న పడవలపై అమెరికా దాడి చేసి 11మంది ప్రాణాలు తీసింది. ఈ దాడికి కారణం పడవల్లో వెనిజువెలా మారకద్రవ్యాల రవాణా చేస్తున్నదని సాకులు చెబుతున్నది. మారకద్రవ్యాలకు నిలయంగా ఉన్న వెనిజువెలా అమెరికా వినాశనానికి కంకణం కట్టుకున్నదని, అందుకే దానిపై దాడి చేస్తామని ట్రంప్ ప్రభుత్వం ప్రచారం చేస్తూ, దాని దోపిడీ విధానాలను, యుద్ధోన్మాదాన్ని మరుగుపరుస్తున్నది. వెనిజువెలా దేశంపై అమెరికా వ్యతిరేకత చాలా కాలంగా కొనసాగుతున్నది. ఆ దేశ భూగర్భంలో చమురు, సహజ వాయువు నిక్షేపాలు, వజ్రాలు, బంగారం మొదలైనవి అపారంగా ఉన్నాయి. తన బహుళజాతి సంస్థల ద్వారా వాటిని తరలించుకుపోతున్న అమెరికాకు 1999 లో తొలిసారి ఆటంకం ఎదురైంది. 1999లో హ్యూగో చావేజ్ వెనిజువెలా అధ్యక్ష బాధ్యతలు చేపట్టాడు. ఒక సంవత్సరం తర్వాత తనను సోషలిస్టు గాను, సామ్రాజ్యవాద వ్యతిరేకిగా ఆయన ప్రకటించుకున్నాడు. అమెరికా దోపిడీకి అడ్డుకట్ట వేశాడు. ప్రభుత్వ సంస్థలను జాతీయం చేయడాన్ని వ్యతిరేకిస్తున్న పెట్టుబడిదారీ అనుకూల ముఠా చావేజ్ పై తిరుగుబాటు ప్రయత్నాన్ని ఆనాటి జార్జిబుష్ ప్రభుత్వం మద్దతు ఇచ్చిందని వెనిజువెలా పేర్కొంది. ఆ తర్వాత రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. బొలీవియా దేశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా హింసాత్మక సమూహాలకు ఒక అమెరికా రాయబారి సహకరించినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆ దేశానికి మద్దతుగా 2008లో వెనిజువెలా అమెరికా రాయబారిని దేశం నుంచి బహిష్కరించింది. దీని ద్వారా అమెరికా చర్యలను వెనిజువెలా వ్యతిరేకించింది. చావేజ్ మరణం తర్వాత 2013 ఏప్రిల్ లో జరిగిన ప్రత్యేక ఎన్నికల్లో నికోలస్ మదురో విజయం సాధించి వెనిజువెలా అధ్యక్షుడు అయ్యాడు. 2024లో జరిగిన ఎన్నికల్లోనూ గెలిచి మూడవ సారి అధ్యక్షునిగా కొనసాగుతున్నాడు. ఈయన పాలనలో ప్రభుత్వరంగ సంస్థలు, పెట్రోలియం పరిశ్రమల వంటివి ప్రభుత్వ నిర్వహణలో కొనసాగుతున్నాయి. ఇది అమెరికాకు కోపం తెప్పించింది. 2014లో దేశంలో హింసను ప్రోత్సహించిన ముగ్గురు అమెరికా దౌత్యవేత్తలను దేశం నుంచి మదురో ప్రభుత్వం బహిష్కరించింది. 2019లో వెనిజువెలా సంక్షోభ సమయంలో మదురో ప్రభుత్వ వ్యతిరేకి అయిన జువాన్ గైడోనూ తాత్కాలిక అధ్యక్షుడిగా గుర్తిస్తున్నట్లు ట్రంప్ ప్రభుత్వం ప్రకటించిన తర్వాత నికోలస్ మదురో ప్రభుత్వం అమెరికాతో సంబంధాలు తెచ్చుకున్నట్లు ప్రకటించింది. 2023లో ప్రతిపక్ష జాతీయ అసెంబ్లీ గైడ్ తాత్కాలిక ప్రభుత్వాన్ని గుర్తించరాదని ఓటు వేయడంతో ఆ వాదన వెడల అమెరికా మౌనం వహించింది. అమెరికా తమ చమురు నిల్వలను లక్ష్యంగా చేసుకుంటున్నదని వెనిజువెలా వెల్లడించడంతో అమెరికాకు చెందిన డెలా వేర్ న్యాయమూర్తి అప్పులు తీర్చడానికి చమురు అమ్మకం గురించి వెనిజువెలాను ఆదేశించాడు. బిలియన్ల డాలర్ల అప్పు తీర్చడానికి మోసపూరితంగా చమురు కంపెనీ సిట్గోను విక్రయించడానికి అధికారం ఇస్తూ అమెరికా కోర్టు నిర్ణయాన్ని వెనిజువెలా ఉపాధ్యక్షుడు, ఆ దేశ పెట్రోలియం మంత్రి డెల్సీ రోడ్రిగ్జ్ ఖండించి ఆ తీర్పును తిరస్కరించాడు. ప్రభుత్వ యాజమాన్యంలోని చమురు సంస్థ అయిన వెనిజువెలా పెట్రోలియోన్ డి వెనిజులా (పిడియుఎస్‌ఎ) హ్యూస్టన్‌కు చెందిన అనుబంధ సంస్థ అయిన సిట్గో, రుణదాతలకు 20 బిలియన్ల అమెరికా డాలర్లకు పైగా బాకీ ఉందనే ప్రచారం జరుగుతున్నది. ఇంతకు ముందు ఇది లాభదాయకంగా ఉన్న చమురు పరిశ్రమ. దీన్ని లక్ష్యంగా చేసుకున్న అమెరికా పెట్టిన అనేక ఆంక్షల వల్ల సంక్షోభంలో ఉండి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంది. కంపెనీల రుణదారుల్లో కెనడియన్ సంస్థ క్రిస్టలిక్స్ కూడా ఉంది. బంగారం, వజ్రాలు, ఇనుము, ఇతర ఖనిజాలతో సమృద్ధిగా ఉన్న క్రిస్టినాస్ గనిని 2008లో స్వాధీనం చేసుకుని జాతీయం చేసినందుకు 2019లో వెనిజువెలా ప్రభుత్వం క్రిస్టలెక్స్‌కు 1.2 బిలియన్లు బాకీ ఉందని మరొక అమెరికా కోర్టు పేర్కొంది. సార్వభౌమాధికారం గల ఒక స్వతంత్ర దేశం ఆ దేశానికి సంబంధించిన అన్ని నిర్ణయాలు, ఆ దేశ ప్రభుత్వం తీసుకునే హక్కు ఉంటుంది. వెనిజువెలా అలాంటి దేశం కాబట్టి పరిశ్రమలను, ఖనిజాల గనులను జాతీయం చేసింది. ఆ దేశ నిర్ణయాలపై అమెరికా కోర్టులు తీర్పులు ఎలా ఇస్తాయి. తీర్పు ఇచ్చే అధికారం కూడా వెనిజువెలా కోర్టులకే ఉంటుంది. అమెరికా ప్రపంచ పోలీసు పాత్ర పోషిస్తూ లేని అధికారాలను తీసుకుంటున్నది. 2023 నాటికి 303 బిలియన్ బ్యారెళ్లగా అంచనాతో ప్రపంచం లోనే అత్యధిక చమురు నిల్వలను వెనిజువెలా కలిగి ఉంది. అయినా ఆ దేశం 2023లో కేవలం 4.05 బిలియన్ల ముడిచమురును మాత్రమే ఎగుమతి చేసింది. ఇది ఇతర చమురు ఉత్పత్తి దేశాల ఎగుమతి కన్నా చాలా తక్కువ. ఇంతకు ముందు ట్రంప్ ప్రభుత్వ పాలనలో ఇతర దేశాలు వెనిజువెలా నుంచి చమురు కొనవద్దని చేసిన హెచ్చరికలే అందుకు కారణంగా ఉంది. ఈ విధంగా వెనిజువెలా దేశాన్ని సైనికంగా బెదిరించడమే కాకుండా దాని ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసే కుట్రలు అమెరికా చేసింది. వెనిజువెలాపై యుద్ధానికి సిద్ధమై ఆ దేశ గగన స్థలాన్ని మూసి వేస్తున్నట్లు ప్రకటించింది. అధ్యక్షుడు నికోలస్ మదురో దేశం విడిచిపెట్టిపోవాలని, అతని మంత్రి వర్గ ముఖ్య సహచరులను కాపాడుకోమని ట్రంప్ బెదిరించినట్లు హెరాల్ అనే అంతర్జాతీయ పత్రిక పేర్కొంది. ట్రంప్ ప్రభుత్వం ప్రకటనను వెనిజువెలా తీవ్రంగా ఖండించింది. ఇది ఏకపక్ష చర్యను చూపిస్తోందని పేర్కొంది. డ్రగ్ మాఫియాపై పోరాటం పేరుతో అమెరికా హద్దులు దాటుతోందని, తమ దేశ సార్వభౌమాధికారాన్ని ప్రశ్నించేలా ఉందని మండిపడింది. వెనిజువెలా ప్రభుత్వాన్ని కూల్చివేయడమే లక్ష్యంగా ట్రంప్ చర్యలు ఉన్నాయని పేర్కొంది. సార్వభౌమాధికారం గల ఒక దేశ గగన స్థలాన్ని మరొక దేశం మూసివేస్తున్నట్లు ప్రకటించడం అంతర్జాతీయ ఒడంబడికలకు విరుద్ధమైనది. అమెరికా ఎప్పుడు అంతర్జాతీయ ఒప్పందాలను గౌరవించకుండా ఉల్లంగిస్తూనే ఉంది. వాస్తవంలేని సాకులతో ఇరాక్ దాడి చేసింది. కొద్ది నెలల క్రితం ఇరాన్‌పై దాడి చేసింది. ఒక స్వతంత్ర దేశమైన వెనిజులా అధ్యక్షుణ్ణి పట్టి అప్పగించమని అమెరికా కోరడం, నికోలస్ మదురో సమాచారం ఇస్తే ఏకంగా 50 మిలియన్ల డాలర్లు (430 కోట్ల రూపాయలు) బహుమతి ప్రకటించడం దాని హంతక మనస్తత్వానికి నిదర్శనం. ఇలాంటి బెదిరింపుల ద్వారా వెనుకబడిన దేశాలన్నీ తన చెప్పుచేతల్లో ఉంచుకోవాలన్నదే అమెరికా విధానం. వెనిజువెలాపై సైనిక చర్యను 70% మంది అమెరికన్లు వ్యతిరేకిస్తున్నారని సిబిఎస్ సర్వే వెల్లడించింది. సైనిక జోక్యాలతో ఇప్పటికే అమెరికా ఆర్థిక వ్యవస్థ గుల్ల అయ్యిందని, వెనిజువెలాపై సైనిక జోక్యం చేసుకోవద్దని అమెరికన్లు కోరుతున్నారు. వెనిజువెలాపై అమెరికా ఆంక్షలను, దాడి చేసే ప్రయత్నాలను తక్షణమే విడనాడాలని, ఒక దేశ అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకోరాదని, వెనుకబడిన దేశాలను బెదిరించే విధానాలను మానుకోవాలని ప్రపంచ ప్రజలు అమెరికాకు వ్యతిరేకంగా ఉద్యమించాలి.

# అపర శ్రీశుకుడు రాజన్న శాస్త్రి


కోటి రతనాల వీణ తెలంగాణ లోని కరీంనగర్ జిల్లా గోదావరి తీరం శ్రీలక్ష్మీనర సింహ దివ్య పుణ్యక్షేత్రం. ధర్మపురిలో వేద పురాణ జ్యోతిష, సంగీత, సాహిత్య కళా రంగాలకు చెందిన పండితులు, విద్వాంసులు, ఆధ్యాత్మిక వేత్తలు జన్మించి ఆఖండ కీర్తి ప్రతిష్టలు గడించారు. జీవితాంతం భాగవత చింతన తోనే గడుపుతూ 5 దశాబ్దాలుగా పలు వేదికలపై అద్భుత ప్రవచనాలు చేసిన మహానుభావుడు, కర్మ యోగి గుండి రాజన్న శాస్త్రి. ఆబాల గోపాలాన్ని పరవశింపజేసే శాస్త్రి ప్రవచనాలకు దేశవిదేశీయులు సైతం అభిమానులయ్యారు. అపరశుక, వాల్మీకి, వ్యాసునిగా ప్రసిద్ధిగాంచిన ఆయన పాలరాతి విగ్రహాన్ని ధర్మపురిలో నెలకొల్పారంటే శాస్త్రి గొప్పతనం అర్థం చేసుకోవచ్చు. గుండి లక్ష్మీనరసింహ ఘనాపాఠి, లక్ష్మీ నర్సమ్మ దంపతులకు 9,12.1898లో జన్మించిన శాస్త్రి గుండి పాపయ్యశర్మకు దత్త పుత్రుడయ్యాడు. ఉర్దూ మాధ్యమంలో ప్రాథమిక విద్య, సంస్కృతాంధ్ర భాషల్లో పాండిత్యం వొరుఘల హన్మంతయ్య సిద్ధాంతి వద్ద లీలావతి గణితం, లౌకిక విద్యలు, తండ్రి వద్ద వేదాధ్యయనం మంథెన గట్టు కృష్ణమూర్తి వద్ద వేదాంగాలు, ఉపనిషత్తులు, ప్రస్తాన త్రయం, శాస్త్రాధ్యయనం, ఇతిహాస పురాణాదులలో శిక్షణ పొందారు. భార్య పేరు గుండమ్మ, ఆయనకు నలుగురు కుమారులు ఒక కుమార్తె కలిగారు. భాగవత, శ్రీవైష్ణవ సంప్రదాయానికనుగుణంగా ముకుందుడు, రఘురాముడు, అచ్యుతుడు, గోవిందుడు, హరిప్రియ అని నామకరణాలు చేశారు. మూర్తీభవించిన భాగవతంగా పేరొందిన నవయోగీంద్ర భిక్షుగీత, ఉద్దవ బోధనలు, రుక్మిణీ కల్యాణం గోపికాగీతాలు, కుంతి, భీష్మ, ధృవ, ప్రహ్లాద, గజేంద్ర బ్రహ్మాస్తవరములు, ఇతిహాసాలు, మృదుమధురంగా ప్రవచించేవారు. ఇప్పటికీ ఆయనను అందరూ అవతార పురుషుడుగా, దైవాంశ సంభూతుడుగా, వ్యాసుడే భువిపైకి రాజన్న పేరుతో వచ్చాడని భావిస్తారు. ఆయన కులమతాలకతీతంగా కలిసిపోవడం, ధర్మపురిలో వారసంత నిర్వహణకు ప్రేరణ, బాలబాలికలను చేరదీసి సంస్కృతం మాట్లాడించడం, వితంతువులకు విద్య అవసరమని భావించి వారిని చదివించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించారు.



భూస్వాములు, దొరలు వస్తే వారిని తన ప్రవచనాలతో దాతలుగా మార్చేవారు. భాగవతంలో 18వేల శ్లోకాలు కంఠతా చదువుతూ అర్థతాత్పర్యాదులను వివరించ గలిగే అసాధారణ ధారణ శక్తి కలవారు. శాస్త్రి పాలరాతి విగ్ర హాన్ని గోదావరి నది వద్ద శ్రీరామ ఆలయ సమీపంలో తాడూరి బాలకృష్ణ మహోపాధ్యాయుడు తన సొంత స్థలంలో ఆవిష్క రింప జేశారు. గుంటూరు వాసులు సంగా వెంకటనారాయ శర్మ ఆదిలక్ష్మీ దంపతులు, పెద్దపల్లి, కరీంనగర్ లో జరిగిన ప్రవచనాల్లో శాస్త్రి ప్రవచనాలను 2005లో శాస్త్రి కుమారుడు రామచంద్రుడు టేపులను సీడీలు, క్యాసెట్లుగా రూపొందించారు. ఇందులో ఉప్పుల రాధాకృష్ణ కృషి చాలా ఉంది. పలుమార్లు కాశీలో కూడా ప్రవచనం చేసిన శాస్త్రిచే కరీంనగర్ వీరాంజనేయ స్వామి దేవాలయంలో మంగళంపల్లి మురహరిశర్మ భాగవత సప్తాహం చేయించారు. శాస్త్రి ప్రవచనాలను 50 మంది లబ్ద ప్రతిష్టులు, శాస్త్రి బంధువులు రాసిన అభిప్రా యాలు, వ్యాసాలతో మనుమడు విష్ణుప్రసాద్ సతీమణి డాక్టర్ వారిజా రాణి సంపాదకురాలిగా, మరో మనుమడు గుండి విష్ణుప్రసాద్ ప్రేరణతో ఎం. శేషాచలం అండ్ కంపని "ఎమెస్కో" ఓ పుస్తకం ప్రచురించింది. ఇంకా ఎందరిదో కృషి ఫలితంగా ఈ మహనీయుని చరిత్ర వెలుగు చూసింది. 30 మే 1975లో 82వ యేట శాస్త్రి బ్రహ్మలీనులైనారు. 1968లో జర్మనీ యువతి శాస్త్రిని సత్కరించి ప్రవచనాలను ఇంగ్లీషులో తర్జుమా చేయించుకొని సంస్కృతం నేర్చుకొంది. ఇంగ్లాండ్ ఎంపీ హ్యూస్ బ్రిటీష్ ప్రభుత్వ ప్రతినిధిగా వచ్చి ప్రవచానాన్ని విని భారత దేశ ధార్మిక ప్రవృత్తి గొప్పదని కొనియాడారు. ధర్మపురి సంస్కృతాంధ్ర కళాశాలకు శంకుస్థాపన చేయగా వేలాది ఉభయ భాషా పండితులకు కల్పతరువై విరాజిల్లుతోంది. ప్రాక్పశ్చిమ ఉత్తర దక్షిణ యాత్రలను సంపూర్ణంగా కాలినడకన పూర్తి చేశారు. జిల్లాకు ఒకప్పటి ముస్లిం కలెక్టర్‌కు ఉర్దూ పారశీక భాషల్లో భాగవత శ్లోకాలు అర్థతాత్పర్యాదులతో వివరించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, దివంగత మాజీ ముఖ్యమంత్రులు బూర్గుల రామృష్ణారావు, మర్రి చెన్నారెడ్డి, దామోదరం సంజీవయ్య, కెవీ కేశవులు, కవిసామ్రాట్ విశ్వనాథ, జువ్వాడి గౌతంరావు, జువాడి చొక్కారావు, తెన్నేటి విశ్వనాథం, కాసుగంటి నారాయణరావు, దివాకర్ల వెంకటావధాని, జువ్వాడి రత్నాకర్ రావు, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, వానమమాలై వరదాచార్యులు, మల్లాది, మార్కండేయశాస్త్రి, వేమూరి లక్ష్మీ నరహరి శాస్త్ర, వంటివారు ఆయన పురాణానికి శ్రోతలుగా పలు సందర్భాలలో శాస్త్రి స్వగృహానికి ఎతెంచి పురాణ శ్రవణం చేసి, పలు సందేహాలు నివృత్తి చేసుకున్నా రంటే గొప్పతనం కాక మరేమిటి. కరపాత్ర స్వామీజీ, శృంగేరీ, కంచి, కామకోటీ, పుష్పగిరి పీఠాధిపుతులు, మధ్వ పీఠాధిపతులు, తలపాక మహారాజు, త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ పెద్ద జీయర్ స్వామి వంటి వారు ధర్మపురిని సందర్శించినపుడు శాస్త్రి ప్రవచనాలు విని అభినందించి సన్మానించారు. కరీంనగర్ కాంగ్రెస్ కురు వృద్దులు మాజీ ఎంపీ, మాజీ మంత్రి జువ్వాడి చొక్కారావు ఇల్లు కట్టిస్తానన్నా, కాసుగంటి నారాయణరావు కొండగట్టు పై 200 ఎకరాల భూమిని రాసిస్తానన్నా, మానకొండూర్ సర్పంచ్ సదాశివరావు తన భూమినంతా దానం చేస్తానన్నా, నాయకులు రాష్ట్రపతి పురస్కార మిప్పిస్తా మన్నా సున్నితంగా తిరస్కరించిన ఉదాత్తుడు రాజన్న శాస్త్రి.

# తెలుగు కథా రచనలో అల్లం నవ ఒరవడులు

సాధారణంగా కథల పాఠకులు కొత్తదనం కోరుకుంటారు. ఇది గ్రహించే కథా రచయితలు పాఠకులను తమ కథల పట్ల ఆసక్తిని పెంపొందించే కథా వస్తువులను ఎంచుకునే ప్రయత్నం చెయ్యడం కద్దు. దీనిని పూర్తిగా అర్థం చేసుకుని తెలుగు కథా రచనలో కొత్త ఒరవడిని సృష్టించాడు అల్లం శేషగిరిరావు. ఎన్నో కథలు వచ్చాయి కాని తెలుగులో వేట గురించి కథలు అల్లం శేషగిరిరావు రాసేవరకూ రానేలేదని చెప్పవచ్చు. అడవిలోని క్రూరమృగాల ప్రాకృతిక ధర్మాలను కథా వస్తువుగా తీసుకున్నా, మానవ మానసిక స్థితిని నిగూఢంగా సూచించడమే ఆయన రచనా లక్ష్యంగా ప్రస్ఫుటం అవుతుంది. మామూలుగా కాక, అయన కథలను విశ్లేషణా పరంగా ఆలోచనకు భూమిక చేశాడు. అల్లం శేషగిరిరావు (డిసెంబర్ 9, 1934 – జనవరి 3, 2000) ప్రముఖ తెలుగు కథా రచయిత. 1934, డిసెంబర్ 9 న ఒడిశా (నాటి ఒడిషా) లోని గంజాం జిల్లాలో జన్మించాడు. శేషగిరి రావు కథలు తమాషాకు రాసిన కథలు కావు. జీవితం గురించి రచయిత తీవ్రఆలోచన, లోతుగా పరిశీలన, జీవితంలో అన్యాయాల గురించి ఆందోళన, వేటకథల నేపథ్యంగా అర్థం చేసుకోవచ్చు. వేటాడడం, అడవి మృగాల స్వభావం, సహజ లక్షణం. ప్రాకృతిక ధర్మం కూడా. సంస్కార వంతుడైన మనిషి మృగంలా మారి బలహీనుణ్ని పీక్కుతినే అరాచ కత్వం, బడుగుల మూలుగులను పీల్చేసే బలాధిక్యతల గురించి నిక్కచ్చిగా, నిజాయతీగా మాట్లాడే కథలు తెలుగులో తక్కువ కనిపిస్తాయి. అలాంటి అరుదైన కథలను పాఠకులకు అందించి, ఆలోచింప చేసిన రచయిత అల్లం శేషగిరిరావు. ఆయన తెలుగు హెమింగ్వే గా లబ్ధ ప్రతిష్టులు. తరాలు మారినా, కాలంలో మార్పు వచ్చినా, అలనాటి నుండి సామాజిక పరిస్థితులలో ఆశించిన మార్పు రానేలేదు. బలవంతుడు, బలహీనునిపై, నిస్సహాయతలపై ఆధిపత్యం కొనసాగుతూనే ఉంది. నాగరిక ముసుగులో దాగిన ఈ అమానవీయతను ఉన్నది ఉన్న ట్టుగా చూపెడతాయి శేషగిరిరావు కథలు. ఇవి మనిషిలోని జంతు ప్రవృత్తిని తేటతెల్లం చేస్తాయి. ఎవరూ చూడని కొత్తకోణాన్ని దర్శించేందుకు వీలు కల్పిస్తాయి. కొత్త ఎత్తుగడ, ఉత్కంఠ, ఆసక్తికర ముగింపూ, అటవీ సంబంధ విశేషాలూ, జంతువుల సహజ ప్రవర్తనాస్థితి.. ఇలాంటి అంశాలతో ఈ కథలు పాఠకులను ఆగకుండా చదివింప జేస్తాయి. రైల్వేలో గుమాస్తాగా పని చేసిన అల్లం శేషగిరిరావు సమాజాన్ని నిశితంగా పరిశీలించిన తీరు అమోఘం, అద్వితీయం, అసమానం. మనుషుల ధోరణు ల్లోని మానవీయ, అమానవీయ కోణాలను, అంతః సంఘర్షణలను అయన అర్థం చేసుకని




కథా వస్తువులుగా మలచు కున్నాడు. తాను చేసుకున్న అవగాహనకు తనదైన భాష, శిల్పాలను జోడించి పాఠకుల హృదయాలను అంది పుచ్చుకునే అద్భుత కథలు రాశాడు. 1980లో 'మంచి ముత్యాలు' పేరిట పుస్తక రూపంలో వచ్చాయి. మరిన్ని కథలను కలుపుకుని 'అరణ్య ఘోష'గా వెలువడ్డాయి. ఇటీవల కథా స్రవంతి (అరసం) వారు 'అల్లం శేషగిరిరావు కథలు' పేరిట ఎంపిక చేసిన వాటిని ప్రచురించారు. శేషగిరిరావు రాసినవి తక్కువే. వాటిలోనూ కొన్ని సుదీర్ఘంగా సాగుతాయి. అయితే.. విషయ ప్రాధాన్యం, వైవిధ్యం మూలంగా ఆ నిడివి పాఠకులను అంతగా బాధించదు. 'మృగ తృష్ణ, వఱడు, ది డెత్ ఆఫ్ ఎ మేనిటర్, జాతి కుక్క, పులి చెరువులో పిట్టల వేట, అశ్వమేధం, నరమేధం, చీకటి' తదితరాలు శేషగిరిరావు కథల్లో చెప్పుకో దగినవి. మనిషికి ప్రతిబింబాలు 'వఱడు' కథ 'దర్పణ్ సీరిస్'లో భాగంగా దూరదర్శన్‌లో సింగిల్ ఎపిసోడ్‌గా ప్రసారమైంది. వఱడు లాంటి మనుషులు మన సమా జంలో ఉన్నారని హెచ్చరించిన ఈ కథ, నాటకం గానూ విశేష ఆదరణ పొందింది. వఱడంటే 'ముసలి నక్క' అని నిఘంటు అర్థం. ముసలి నక్కలు వాటంతటవి వేటాడి తినలేవు కదా. దాంతో పగలంతా ఇతర జంతువుల ఉనికిని కనిపెట్టి, రాత్రిపూట పులిని వాటిమీదకి ఉసిగొల్పి చంపిస్తాయి. పులి తినగా మిగిలిన మాంసంతో కడుపు నింపు కుంటాయి. ఈ కథలో మనిషిలో దాగుండే జంతు స్వాభావిక క్రౌర్యాన్ని చూపించాడు. అందుకే ఈ కథకు 'ది డెత్ ఆఫ్ ఎ మేనిటర్'గా పేరు పెట్టాడు. 'మృగ తృష్ణ' కథలో కనిపించేది దుప్పి వేట కాదు. అది అక్షరాలా బలహీనుడి మీద బలవంతుడి వేట మాత్రమే. ఒకరిది విలాసం కొరకు వేట. మరొకరిది జీవిక కోసం పోరుబాట. పులులను దర్జాగా వేటాడి, వాటి చర్మాలను కోటగోడలకి వేలాడ దీసుకునే జమిందారీలను ఏ చట్టాలూ ఏమీ చేయలేవు. చర్యలు తీసుకోనూ లేవు. పిట్టలను కొట్టి బతికే బడుగుజీవులకే అన్ని శిక్షలూ అమలవుతుంటాయి. కన్నీటిగాథ 'చీకటి', ఆరిపోయిన చైతన్యాగ్ని కణాన్ని రాజేస్తుంది. మనిషికి ప్రతిబింబాలు తుపాకీ చప్పుళ్ల తోనూ, కొండగొర్రె అరు పుల తోనూ, పులి గాండ్రిం పుల తోనూ, దగాపడ్డ దీనుడి మూలు గులతో ప్రతిధ్వనించే శేషగిరిరావు ఏ కథను తరిచిచూసినా, వేదనాభరిత 'అరణ్య ఘోష' వినపడుతూ ఉంటుంది. ఉదాత్తంగా, గంభీరంగా సాగిపోయే ఈ కథలు ప్రాకృతిక సౌందర్యాన్ని కొత్తకోణంలో చూపిస్తాయి. వైవిధ్య పక్షి జాతుల ప్రస్తావన అక్కడక్కడ మనసును ఉల్లాస పరుస్తుంది. ఉల్లంకి పిట్టలూ, తీతువ పిట్టలూ, పరదలూ, గూడ కొంగలూ, పాముల వార (పెద్ద కొంగలు).. ఇలా పక్షులూ, వాటి గమనాలనూ గమ్మత్తుగా వివరిస్తారు రచయిత. వేటను వర్ణించేటప్పుడు మాత్రం భయానక వాతావరణాన్ని సృష్టిస్తాడు. వేటాడేది మనిషి అయినా, మృగమైనా అడవి రక్తంలో స్నానించినట్టు ఓ భీతావహ చిత్రం కళ్లముందు కదలాడేటట్టు కథని నడిపిస్తాడు. జానెడుపొట్టకోసం దేవులాడుకొనే దీనుల పోరాటాలు కనిపిస్తాయి. జంతువుల వేట నేపథ్యంలో మనిషిలో దాగుండే క్రూరత్వాన్ని, నాగరిక సమాజంలో మానవ స్వభావాన్ని మృగాలవైపునుంచి చెప్పుకొస్తాయి అల్లం శేషగిరిరావు కథలు. సాహిత్యంలో వీటిని 'వేట కథలు' అన్నారు. కానీ, చారిత్రకంగా వేట అసలు అర్థాన్ని నిర్వచించ గలిగితే ఇవి సమాజంలోని ఆధిపత్య శక్తులచేతుల్లో నానా హింసలకు గురైన బడుగుల జీవితాలను కళ్లకుకట్టే యాథార్థ గాథలని అర్థమవుతుంది. ఇదే మారణ హోమం ఇప్పటికీ కొనసాగుతుందని ఈ కథలు చదివితే పాఠకులు కచ్చితంగా అంగీకరిస్తారు. బతుకే బలిపీఠంగా మారుతున్న నేటి సమాజంలో ఆధిపత్యం మీద పోరాటం చేసేవారు ఎప్పుడూ ఓడిపోతూనే ఉంటారు. చీకటి కోణాలెన్నింటినో వెలుతురు బాట పట్టించిన అల్లం శేషగిరిరావు తర్వాత, మళ్లీ ఇలాంటి కథలు మళ్లీ రానే రాలేదు.

## సుదీర్ఘ రాజకీయ అనుభవశాలి

వల్లూరి బసవరాజు అంటే చాలా మందికి తెలియక పోవచ్చు కాని, వి.బి.రాజుగానే పాతతరం సీనియర్ నాయకునిగా, సుపరిచితుడే. నెహ్రూ, పటేల్, లాల్ బహదూర్ తదితర కాంగ్రెస్ అగ్రనేతలతో నేరుగా సంబంధాలు కలిగి ఉన్న నేత. అయన ప్రసిద్ధులైన స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణా ప్రాంతంలో నైజాం పాలనకు వ్యతిరేకంగా, ఆంధ్రోద్యమ కారుడు, పత్రిక నిర్వాహకుడు, రచయిత, రాజకీయ నాయకుడు. హేతువాది. ఆయన పలువురు ముఖ్య మంత్రుల ప్రభుత్వాలలో పని చేశాడు. రెండు సార్లు రాజ్యసభ సభ్యులుగా, రాజ్యసభ ప్యానల్ ఛైర్మన్ గా ఉన్నాడు. ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమా వేశాల్లో భారత ప్రతినిధిగా పాల్గొ న్నాడు. గోల్కొండ పత్రికలో పలు రచనలు చేశాడు. డైలీ న్యూస్ పత్రికను స్వీయ సంపాదకత్వంలో వెలువరించాడు. ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ రూపకర్త. తెలంగాణ సమస్యపై ప్రధాని ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు సూచించ డానికై తెలంగాణ ప్రజాసమితి 1971 జనవరి 3న పద్నాలుగు మంది సభ్యులతో మియమింప బడిన ఉప సంఘంలో, మర్రి చెన్నారెడ్డి, నూకల రామచంద్రారెడ్డి, ఎస్.బి. గిరి, మదన్ మోహన్, జి. వెంకటస్వామి, జె. ఈశ్వరీ బాయి తదితరులతో బి.బి.రాజు క్రియా శీలక పాత్ర పోషించాడు. వాస్తవా నికి దశాబ్దాల క్రితం తెలుగువారి చరిత్రను ప్రభావితం చేసిన అగ్ర నేతలలో ఆయన ఒకరు, స్వయం కృషిలో ఒక గొప్ప నాయకుడుగా ఎదిగాడు. ఇంజనీరుగా వృత్తి కొనసాగిస్తూ, హైదరాబాద్ లో కార్మిక ఉద్యమానికి పునాదులు వేశాడు. హైదరాబాద్ విముక్తి పోరాటానికి, ఆంధ్రోద్య మానికి ఆకర్షితుడై, స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావు, కొండా వెంకట రంగారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి వంటి అగ్ర నాయకులతో కలిసి పనిచేశాడు. హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనమయ్యాక పెల్లోడీ నాయకత్వాన మొదటి మంత్రివర్గం ఏర్పడినప్పుడు రాజు అందులో స్థానం పొందాడు. వల్లూరి బసవరాజు 1914లో బాపట్లలో ఒక సాధారణ కుటుంబంలో జన్మించాడు. 1934లో మద్రాసు గిండిలోని ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా పొందాడు. చదువు పూర్తయిన తర్వాత 19 యేళ్ల వయసులో హైదరాబాద్ లో ఇంజనీరుగా స్థిరపడ్డాడు. హైదరా బాద్ లో స్థిరపడిన మొదటి ఏడాదే, 1934 లోనే ఖమ్మంలో జరిగిన మూడవ నైజాం రాష్ట్ర ఆంధ్ర మహా సభలలో ఒక సందర్శకునిగా పాల్గొన్నాడు. నిజాం పాలనలో రాజకీయాభిప్రాయాలను వ్యక్తం చేయటానికి గాని, కనీసం సంఘ సంస్కరణలను చర్చించడానికి గాని సంస్థాన ప్రభుత్వం అనుమతి ఇచ్చేవారు కారు. అక్కడ సురవరం ప్రతాప రెడ్డితో ఏర్పడిన సాన్నిహిత్యం వి.బి.రాజుకు తెలంగాణ ప్రజలకు సంబంధించిన కీలకమైన అనేక ముఖ్య విషయాలపై అభిప్రాయాలు ఏర్పరచు కొనటానికి అవకాశం కలిగించింది. 1936లో షాద్ నగర్‌లో 5వ ఆంధ్ర మహాసభ సభాస్థలి నిర్మాణ బాధ్యత తీసుకున్నాడు. 1937లో శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయానికి సురవరం ప్రతాపరెడ్డి అధ్యక్షులుగా, వి.బి.రాజు కార్యదర్శిగా పని చేశారు.

# ఈ డ్రింక్స్ తాగితే ఆరోగ్యంతోపాటు అందం!



ఈరోజుల్లో తినే ఆహారం నుంచి పీల్చే గాలివరకు ప్రతీది కలుషితంగానే మారుతోంది. మరీ ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో, కాలుష్యం స్థాయి రోజురోజుకు పెరిగిపోతోంది. మనం పీల్చే గాలి, తినే ఆహారం ద్వారా అనేక విషపూరిత పదార్థాలు మన శరీరంలోకి చేరుతున్నాయి . ఈరోజుల్లో తినే ఆహారం నుంచి పీల్చే గాలివరకు ప్రతీది కలుషితంగానే మారుతోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో, కాలుష్యం స్థాయి రోజురోజుకు పెరిగిపోతోంది. మనం పీల్చే గాలి, తినే ఆహారం ద్వారా అనేక విషపూరిత పదార్థాలు మన శరీరంలోకి చేరుతున్నాయి. కాలుష్యం కేవలం ఊపిరితిత్తులకే కాదు, మొత్తం శరీరంపై, ముఖ్యంగా చర్మం, జీర్ణ వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. ఈ విష పదార్థాల ప్రభావాన్ని తగ్గించడానికి, మన శరీరాన్ని అంతర్గతంగా శుద్ధి చేసుకోవడం చాలా అవసరం. అందుకు సరైన మార్గం, కొన్ని ప్రత్యేకమైన డిటాక్స్ పానీయాలు. ఇది అత్యంత ప్రాచుర్యం పొందిన డిటాక్స్ పానీయం. ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో నిమ్మరసం, కొద్దిగా తేనె కలిపి తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ శుభ్రపడుతుంది. నిమ్మలో ఉండే విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేసి, కాలుష్యం వల్ల కలిగే ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను రక్షిస్తుంది. పసుపులో కర్కుమిన్ అనే శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణం ఉంటుంది, ఇది కాలుష్యం వల్ల కలిగే అలర్జీలను తగ్గిస్తుంది. అల్లం జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. ఈ టీని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. కీరదోసకాయలో నీటి శాతం అధికంగా ఉంటుంది, ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. పుదీనా జీర్ణశక్తిని పెంచి, శరీరంలోని విషాన్ని మూత్రం ద్వారా బయటకు పంపడానికి సహాయపడుతుంది. ఈ పానీయం చర్మాన్ని కూడా కాంతివంతంగా ఉంచుతుంది. ఉదయాన్నే ఒక గ్లాసు నీటిలో ఒక టీస్పూన్ ఆపిల్ సైడర్ వెనిగర్ కలిపి తాగడం వల్ల శరీరంలోని పిహెచ్ స్థాయి సమతుల్యమవుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడమే కాక, కాలుష్యం వల్ల ఏర్పడిన టాక్సిన్స్‌ను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది. గ్రీన్ టీలో ఉండే కాటెచిన్స్ అనే యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. ఇది ముఖ్యంగా కాలుష్యం వల్ల ఊపిరితిత్తులపై పడే ఒత్తిడిని, ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గించడానికి సహాయపడుతుంది. ఈ డిటాక్స్ డ్రింక్స్‌ను క్రమం తప్పకుండా తాగడం ద్వారా, శరీరాన్ని కాలుష్యం బారి నుండి కాపాడుకోవచ్చు. ఇవి కేవలం విషాన్ని తొలగించడమే కాక, శక్తిని పెంచి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయపడతాయి.

# రాత్రిళ్లు మీకూ నిద్రపట్టడం లేదా?



ప్రతి రాత్రి మంచి నిద్ర మనల్ని ఆరోగ్యంగా, చురుగ్గా ఉంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దీని కోసం రోజుకు కనీసం 7 నుంచి 8 గంటలు నిద్రపోవాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. కానీ నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలి కారణంగా చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. ప్రతి రాత్రి మంచి నిద్ర మనల్ని ఆరోగ్యంగా, చురుగ్గా ఉంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దీని కోసం రోజుకు కనీసం 7 నుంచి 8 గంటలు నిద్రపోవాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. కానీ నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలి కారణంగా చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. మంచి నిద్ర పొందడానికి, కొంతమంది ధ్యానం, నిద్రపోతున్నప్పుడు కళ్ల మాస్క్ ధరించడం వంటి పద్ధతులను అనుసరిస్తుంటారు. దీనితో పాటు సాక్స్ ధరించడం కూడా మంచి నిద్ర పొందడానికి సహాయపడుతుందని నిపుణులు అంటున్నారు. పడుకునే ముందు మీ పాదాలకు సాక్స్ ధరించడం వల్ల పాదాలు వెచ్చగా మారుతాయి. తద్వారా హాయిగా నిద్రపడుతుందట. వర్జీనియాలోని నేషనల్ స్లీప్ ఫౌండేషన్ నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం.. సాక్స్ ధరించి నిద్రపోయేవారు త్వరగా నిద్రపోతారు, ఎక్కువసేపు నిద్రపోతారని వెల్లడించింది. శాన్ ఫ్రాన్సిస్కోకు చెందిన బయోమెడికల్ శాస్త్రవేత్త డాక్టర్ బీకిన్ లువో ప్రకారం నిద్రపోతున్నప్పుడు మీ పాదాలను వెచ్చగా ఉంచుకోవడం నిద్రపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందని తెలిపారు. మొత్తంమీద సాక్స్ ధరించడం వల్ల బాగా నిద్రపోతారన్నమాట. ఇందుకోసం, రాత్రి పడుకునే ముందు మీ పాదాలను బాగా శుభ్రం చేసుకుని, వాటిని పూర్తిగా ఆరబెట్టి మంచి మాయిశ్చరైజర్ రాసుకుని, ఆపై పడుకునే ముందు సాక్స్ ధరిస్తే మంచి నిద్ర వస్తుందని చెబుతారు. పడుకునే ముందు సాక్స్ ధరించడం వల్ల నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. పాదాలు వెచ్చగా ఉన్నప్పుడు రక్త నాళాలు విస్తరిస్తాయి. ఇది మెరుగైన రక్త ప్రసరణ, విశ్రాంతిని ప్రోత్సహిస్తుంది. అందువల్ల పడుకునే ముందు పాదాలకు సాక్స్ ధరించినట్లయితే మంచి నిద్ర వస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. అంతే కాదు దీని వల్ల ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయట. సాక్స్ ధరించడం వల్ల మడమల పగుళ్ల సమస్య రాకుండా ఉంటుంది.

సాక్స్ ధరించడం వల్ల పాదాల వాపు, నొప్పి తగ్గుతాయి.క్రమం తప్పకుండా సాక్స్ ధరించడం వల్ల మీ పాదాలు అందంగా కనిపిస్తాయి. వైద్యుల అభిప్రాయం ప్రకారం.. మీ పాదాలను వెచ్చగా ఉంచుకోవడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. కానీ గుర్తుంచుకోవలసిన కొన్ని విషయాలు ఉన్నాయి. సాక్స్ చాలా గట్టిగా లేదా మురికిగా ఉంటే చెమట పేరుకుపోతుంది. ఇది దురద, చర్మంపై దద్దుర్లు, ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారితీస్తుంది. అలాగే బిగుతుగా ఉండే సాక్స్ ధరించడం వల్ల రక్త ప్రసరణకు అంతరాయం కలుగుతుంది. దీనివల్ల పాదాలు తిమ్మిరి అనుభూతి చెందుతాయి. కాబట్టి మీరు పడుకునే ముందు సాక్స్ ధరించాలనుకుంటే తేలికపాటి కాటన్ సాక్స్ ధరించాలి. మరీ బిగుతుగా ఉండే సాక్స్ ధరించవద్దు.

# గుమ్మడి గింజలు ఎక్కువ తింటే ఇంత డేంజరా?



గుమ్మడికాయ గింజలు పోషక శక్తి కేంద్రం. పోషకమైనవి, ఆరోగ్యకరమైనవి. గుమ్మడికాయ గింజలలో జింక్, మెగ్నీషియం, భాస్వరం, రాగి, నియాసిన్, ట్రిప్టోఫాన్, ప్రోటీన్ ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన రక్త నాళాలను నిర్వహించడానికి, శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి సహాయపడే ముఖ్యమైన కొవ్వు ఆమ్లాల అద్భుతమైన మూలం కూడా. కానీ కొంతమంది వాటిని తినకూడదని అంటారు. కొంతమందికి గుమ్మడి గింజలు తినటం వల్ల అలెర్ సమస్యలు తలెత్తుతాయి. గుమ్మడి గింజలు అలెర్జీలను కలిగిస్తాయి. గొంతు నొప్పి, తుమ్ములు వస్తాయి. అలాంటి వ్యక్తులు గుమ్మడి గింజలను తీసుకునే ముందు వారి వైద్యుడిని సంప్రదించాలి.గుమ్మడి గింజలు తరచుగా తినడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కలుగుతాయి. గుమ్మడి గింజల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఎక్కువగా తింటే కడుపు నొప్పి, విరేచనాలు వస్తాయి. గుమ్మడి గింజలు కొంతమందిలో బరువు పెరగడానికి కారణం అవుతాయి. గుమ్మడికాయ గింజల్లో పొటాషియం, మెగ్నీషియం ఉంటాయి. ఇవి అధిక రక్తపోటుకు హానికరం. అందువల్ల, అధిక రక్తపోటు ఉన్నవారు గుమ్మడికాయ గింజలను తీసుకునే ముందు వారి వైద్యుడిని సంప్రదించాలి. గుమ్మడి గింజలు తరచుగా తినడం వల్ల కొంతమందిలో బీపీ తగ్గుతుంది. చిన్న పిల్లలకు గుమ్మడి గింజలు ఇవ్వకూడదు. అవి గొంతులో ఇరుక్కుపోవచ్చు. పెద్దలు కూడా వాటిని బాగా నమిలి తినాలి. గుమ్మడికాయ గింజల్లో నూనె ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారికి మంచిది కాకపోవచ్చు. సెలియాక్ వ్యాధి ఉన్న కొంతమంది గ్లూటెన్ ద్వారా ప్రభావితమవుతారు. గుమ్మడికాయ గింజలలో కూడా గ్లూటెన్ ఉండవచ్చు. కాబట్టి సెలియాక్ వ్యాధి ఉన్నవారు గుమ్మడికాయ గింజలకు దూరంగా ఉండాలి. మీరు గుమ్మడికాయ గింజలను ఎక్కువగా తినకూడదు. ఎందుకంటే ఈ గింజలు కేలరీలు అధికంగా ఉంటాయి. ఎక్కువ మొత్తంలో తింటే వేగంగా బరువు పెరగడానికి దారితీస్తుంది. గుమ్మడి గింజలు అధికంగా తీసుకుంటే అవి విరేచనాలకు కారణమవుతాయి. అవి కడుపు నొప్పి, తిమ్మిర్లు, ఉబ్బరం కూడా కలిగిస్తాయి. అంతేకాకుండా, అవి కడుపు నొప్పిని కూడా కలిగిస్తాయి.

# చెన్నంగి ఆకులతో చెప్పలేనన్నీ లాభాలు





మన చుట్టూ ఉండే ప్రకృతిలో లభించే ఔషధ గుణాలు కలిగిన ఆకు కూరలు ఉన్నాయి. వాటిలో కసివింద చెట్టు కూడ ఒకటి. దీనిలో చిన్న కసివింద, పెద్ద కసివింద అని రెండు రకాల చెట్లు ఉంటాయి. దీనిని చిన్న చెన్నంగి, పెద్ద చెన్నంగి అని కూడా పిలుస్తారు. చిన్న చెన్నంగిని ఉపయోగించి కడుపులో ఉండే వ్యర్థాలను బయటకు పంపించవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఈ చెట్టు ప్రతిభాగం ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉండి మనకు వచ్చే అనేక రకాల వ్యాధులను నయం చేయడంలో ఉపయోగపడుతుంది. చిన్న చెన్నంగిని ఉపయోగించి కడుపులో ఉండే వ్యర్థాలను బయటకు పంపించవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. కసివింద చెట్టు రసం చేదుగా ఉండి వేడిని కలిగిస్తుంది. దీనిలోని గుణాలు వాతాన్ని, విషాన్ని హరించే శక్తి ఈ కసివింద చెట్టుకు ఉంది. గాయాలను, వ్రణాలను, చర్మ రోగాలను నయం చేయడంలో ఈ మొక్క ఎంతగానో ఉపయోగపడుతుంది. కసివింద చెట్టు ఆకులను వెన్నతో నూరి చచ్చుబడిన పక్షవాత భాగాలపైన ప్రతిరోజూ మర్దనా చేయడం వల్ల అవి పూర్వ స్థితికి చేరుకుంటాయి. కసివింద ఆకులను, వేరు బెరడును ఎండబెట్టి పొడిలా చేసుకుని నిల్వ చేసుకోవాలి. ఈ పొడికి తేనెను కలిపి లేపనంగా రాసుకోవడం వల్ల అనేక రకాల చర్మ వ్యాధులు, గాయాలు, వ్రణాలు తగ్గుతాయి. కసివింద గింజలను దోరగా వేయించి పొడిలా చేసుకోవాలి. ఈ పొడిని కషాయంలా చేసుకుని అందులో తగినన్ని పాలు, కండచక్కెర కలిపి కాఫీ లా తాగుతూ ఉంటే సమస్త మూత్ర రోగాలు తగ్గుతాయి. రక్తం కూడా శుద్ధి అవుతుంది. కసివింద గింజల పొడిని అర టీ స్పూన్ లేదా ఒక టీ స్పూన్ పరిమాణంలో తీసుకుని దానికి ఒక టీ స్పూన్ తేనెను కలిపి రెండు పూటలా భోజనానికి గంట ముందు తీసుకుంటూ ఉండడం వల్ల అతిమూత్ర వ్యాధి తగ్గుతుంది. కసివింద వేర్ల బెరడును పొడిగా చేసి జల్లించి నిల్వ చేసుకోవాలి. తీవ్రతను బట్టి 2 గ్రా. నుండి 5 గ్రా. మోతాదులో ఈ పొడిని తీసుకుని 2 టీ స్పూన్ల ఆవు పాలతో కలిపి రెండు పూటలా భోజనానికి గంట ముందు తీసుకుంటూ ఉండడం వల్ల బోద వాపులు తగ్గుతాయి. ఈ చిట్కాను పాటించేటప్పుడు విరేచనాలు అయ్యే అవకాశం ఉంటుంది . కనుక మొదటిగా కొద్ది మోతాదులో తీసుకుని తరువాత మోతాదును పెంచాలి. ఉబ్బు రోగాన్ని తగ్గించడంలో కూడా కసివింద చెట్టు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ పొడిని 2 నుండి 3 గ్రాముల మోతాదులో తీసుకుని దానికి ఒక టీ స్పూన్ తేనెను కలిపి రెండు పూటలా భోజనానికి గంట ముందు తీసుకుంటూ ఉండడం వల్ల శరీరంలో ఉండే చెడు నీరు అంతా పోయి ఉబ్బు రోగం తగ్గుతుంది. గాయాల నుండి ఆగకుండా రక్తం కారుతూ ఉంటే, ఈ చెట్టు ఆకులను దంచి కట్టుగా కట్టడం వల్ల గాయాల నుండి రక్తం కారడం తగ్గుతుంది. ఈ మొక్క పువ్వులను దంచి వస్త్రంలో వేసి రసాన్ని తీయాలి. ఈ రసాన్ని ఒకటి లేదా రెండు చుక్కల పరిమాణంలో కంటిలో వేసుకుంటూ ఉంటే ఏడు రోజులల్లో రేచీకటి తగ్గుతుంది. పచ్చి కసివింద ఆకులు 20 గ్రా. చొప్పున తీసుకుని వాటిని 12 మిరియాలతో కలిపి మెత్తగా నూరి రసాన్ని తీయాలి. ఈ రసానికి కొద్దిగా నీటిని కలిపి పాము కరిచిన వారికి తాగించాలి. అలాగే ఈ మొక్క ఆకులను నూరి పాము కరిచిన చోట ఉంచి కట్టుగా కట్టాలి. ఇలా చేయడం వల్ల పాము విషం హరించుకుపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా కసివింద చెట్టుతో మనం బోలెడు ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఈ మొక్క ఎక్కడ కనిపించినా వదలకుండా ఇంటికి తెచ్చుకోండి.



# గతేడాది ఎంగేజ్‌మెంట్.. ఇప్పుడు బంధాన్ని బయటపెట్టారు

హీరోయిన్ సమంత.. గతవారం పెళ్లి చేసుకుంది. దర్శకుడు రాజ్‌తో కొత్త జీవితాన్ని ప్రారంభించింది. వీళ్లిద్దరికీ గతంలోనే వేర్వేరుగా వివాహాలు జరిగాయి కానీ కొన్నాళ్లకు విడాకులు తీసుకున్నారు. ఇప్పుడు ఒక్కటయ్యారు. ఈ విషయం పక్కనబెడితే మరో తెలుగు హీరోయిన్ కూడా ఇప్పుడు ఆల్రెడీ పెళ్లయిన ఓ వ్యక్తితో ప్రేమలో ఉంది. ఇప్పుడు పెళ్లికి సిద్ధమైంది. ఈ మేరకు తమ బంధాన్ని అధికారికంగా వెల్లడించారు! తెలుగు కుటుంబంలో పుట్టిన సునయన.. 'కుమారి %జం% కుమారి' అనే సినిమాతో నటిగా కెరీర్ ప్రారంభించింది. తర్వాత సమ్ థింగ్ స్పెషల్, 10%ష్ట% క్లాస్, పగలే వెన్నెల, మిస్సింగ్ తదితర చిత్రాల్లో నటించింది. అయితే టాలీవుడ్‌లో పెద్దగా గుర్తింపు రాకపోవడంతో తమిళంలో ట్రై చేసింది. ఈమెకు హిట్స్ పడ్డాయి. రీసెంట్ టైంలో అయితే శ్రీ విష్ణు 'రాజ రాజ చోర'లో నటించింది. ఈ ఏడాది వచ్చిన 'కుబేర' మూవీలో నాగార్జున పాత్రకు భార్యగా కనిపించింది. అసలు విషయానికొస్తే.. గతేడాది జూన్‌లో తనకు నిశ్చితార్థం జరిగిన విషయాన్ని హీరోయిన్ సునయన బయటపెట్టింది. సోషల్ మీడియాలో ఓ ఫొటో పోస్ట్ చేసింది. కాకపోతే కాబోయే వ్యక్తి ఎవరనేది రివీల్ చేయలేదు. కొన్నాళ్లకు రూమర్స్ వచ్చాయి. యూఏఈకి చెందిన యూట్యూబర్ ఖలీద్ అల్ అమేరీతో ప్రేమలో ఉందని టాక్ వినిపించింది. కాకపోతే దీన్ని సునయన ఎప్పుడు ధ్రువీకరించలేదు. తాజాగా ఖలీద్.. సునయతో బంధాన్ని పబ్లిక్ చేశాడు. ఖలీద్ పుట్టినరోజు రెండు రోజుల క్రితం జరగ్గా.. సునయనతో కలిసి సెలబ్రేట్ చేసుకున్నాడు. చేతులు పట్టుకుని తీసుకున్న ఓ సెల్ఫీని కూడా ఖలీద్.. తన ఇన్ స్టాలో పోస్ట్ చేశాడు. దీంతో గతేడాది వచ్చినవి రూమర్స్ కాదు నిజమేనని క్లారిటీ వచ్చేసింది. ఇప్పుడు రిలేషన్ బయటపెట్టారంటే త్వరలో పెళ్లి చేసుకుని గుడ్ న్యూస్ చెబుతారేమో? ఖలీద్ విషయానికొస్తే.. యూఏఈకి చెందిన యూట్యూబర్ ఇతడు. సలామా అనే యూట్యూబర్‌ని 2007లో పెళ్లి చేసుకున్నాడు.



# తగ్గని మెరుపులు.. లాంగ్ గ్యాప్ తర్వాత కియారా అద్వానీ బ్యాక్ టు షూట్

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని ముద్దుగుమ్మల్లో ఒకరు కియారా అద్వానీ భరత్ అనే నేను, వినయ విధేయ రామ సినిమాలతో టాలీవుడ్‌లో మెరిసింది. హిందీలో వన్ ఆఫ్ ది లీడింగ్ భామల్లో ఒకరిగా కొనసాగుతున్న ఈ ముద్దుగుమ్మ తన కోస్టార్, బాలీవుడ్ యాక్టర్ సిద్దార్థ్ మల్హోత్రాను పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. కియారా–సిద్దార్థ్ కపుల్ ఈ ఏడాది జులై 15న పండంటి కూతురుకు స్వాగతం పలికారు. ప్రెగ్నెన్సీ, డెలివరీ కారణంగా చాలా కాలంగా మేకప్ వేసుకోని ఈ బ్యూటీ మళ్లీ కెమెరా ముందు ప్రత్యక్షమైంది. కియారా అద్వానీ ఆఫ్ షోల్డర్ షర్ట్, షార్ట్స్‌లో షూటింగ్ లొకేషన్‌కు వచ్చింది. పొట్టి డ్రెస్‌లో హొయలు పోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ప్రస్తుతం కియారా అద్వానీ కన్నడ, ఇంగ్లీష్ బైలింగ్వల్ డ్రామా టాక్సిక్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కియారా అద్వానీ కూతురు పుట్టిన తర్వాత కూడా మునుపటిలా మెస్మరైజింగ్ లుక్‌లో కనిపిస్తున్న స్టిల్స్, విజువల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి.

స్పోర్ట్స్

# భారత క్రికెటర్లకు షాకిచ్చిన ఐసీసీ.. మ్యాచ్ ఫీజులో భారీ కోత..!

విశాఖ వన్డేలో అదిరే విజయంతో సిరీస్ గెలుపొందిన టీమిండియా భారీ షాక్. స్లో ఓవర్ రేటు కారణంగా భారత జట్టుపై అంతర్జాతీయ క్రికెట్ మండలి భారీ జరిమానా విధించింది. సిరీస్‌లో రెండోదైన రాయ్‌పూర్ వన్డే లో నిర్ణీత సమయంలోపు ఓవర్లు పూర్తి చేయనుందన.. భారత క్రికెటర్ల మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధించింది ఐసీసీ. ఈ విషయాన్ని సోమవారం ఐసీసీ వెల్లడించింది. స్వదేశంలో దక్షిణాఫ్రికాకు టెస్టు సిరీస్ సమర్పించుకున్న భారత జట్టు వన్డేల్లో మాత్రం పంజా విసిరింది. రాంచీ వన్డేలో ఉత్కంఠ విజయంతో సిరీస్‌లో బోణీ కొట్టిన టీమిండియా.. విరాట్ కోహ్లీ(105), రుతురాజ్ గైక్వాడ్(102) శతకాల మోతతో రాయ్‌పూర్‌లోనూ ప్రత్యర్థికి పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించింది. 359 పరుగుల రికార్డు లక్ష్యాన్ని సఫారీ టీమ్ మరో నాలుగు బంతులు ఉండగానే అందుకుని సిరీస్ సమం చేసింది. అయితే.. ఈ మ్యాచ్‌లో టీమిండియా 2 ఓవర్లు వెనకబడింది. ఈ విషయాన్ని గుర్తించిన రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ ఐసీసీ దృష్టికి తీసుకెళ్లారు. ఐసీసీ నిబంధనల్లోని ఆర్టికల్ 2.22 ప్రకారం స్లో ఓవర్ రేటుకు జట్టు సభ్యులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇదే విషయమై విచారణ సందర్భంగా కెప్టెన్ కేఎల్ రాహుల్ తన పొరపాటును అంగీకరించాడు. టీమిండియా ఆటగాళ్లకు ఫైన్ విధించాలనే నిర్ణయాన్ని ఆన్ ఫీల్డ్ అంపైర్లు రాడ్ టక్నర్, రోహన్ పండిట్.. థర్డ్ అంపైర్ సామ్ నొగజ్స్కీ, ఫోర్త్ అంపైర్



జయరామన్ మదన్‌గోపాల్ ఆమోదించారు. దాంతో.. రాయ్‌పూర్‌లో స్లో ఓవర్ రేటు కారణంగా భారత క్రికెటర్ల మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధిస్తూ నిర్ణయం తీసుకుంది ఐసీసీ. కీలకమైన మూడో వన్డేలో 9 వికెట్ల తేడాతో గెలుపొందిన టీమిండియా 2–1తో సిరీస్ కైవసం చేసుకుంది.

## న్యూజిలాండ్‌కు 'ట్రిపుల్' షాక్



స్వదేశంలో వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో న్యూజిలాండ్‌కు ట్రిపుల్ షాక్ తగిలింది. డిసెంబర్ 10 నుంచి వెల్లింగ్టన్ వేదికగా జరుగబోయే రెండో టెస్ట్‌కు ముందు ఏకంగా ముగ్గురు స్టార్ బౌలర్లు గాయపడ్డారు. మ్యాట్ హెన్రీ కాఫ్ ఇంజ్యూరితో, నాథన్ స్మిత్ సైడ్ స్ట్రెయిన్‌తో, మిచెల్ సాంట్నర్ గ్రోయిన్ ఇంజ్యూరితో మిగతా రెండు టెస్ట్‌లకు దూరమయ్యారు. వీరి స్థానాల్లో ఆల్‌రౌండర్ క్రిస్టియన్ క్లార్క్, ఫాస్ట్ బౌలర్ మైఖేల్ రే, గ్లెన్ ఫిలిప్ జట్టులోకి వచ్చారు. స్మిత్, హెన్రీ తొలి టెస్ట్ సందర్భంగా గాయపడగా.. సాంట్నర్ ఇదే గాయం కారణంగా తొలి టెస్ట్‌కు కూడా దూరంగా ఉన్నాడు. పై ముగ్గురితో పాటు కొత్తగా మరో ఎంపిక కూడా జరిగింది. తొలి టెస్ట్ సందర్భంగా గాయపడిన టామ్ బ్లండెల్‌కు కవర్‌గా మిచ్ హేను కూడా జట్టులోకి తీసుకున్నారు. కాగా, క్రైస్ట్‌చర్చ్ వేదికగా జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ రసవత్తరంగా సాగింది. విండీస్ బ్యాటర్లు అసమాన పోరాటపటిమతో 531 పరుగుల అతి భారీ లక్ష్యాన్ని ఛేదిస్తూ మ్యాచ్‌ను డ్రా చేసుకున్నారు. షాయ్ హెూప్ సూపర్ సెంచరీ (140).. జస్టిన్ గ్రీవ్స్ అజేయ డబుల్ సెంచరీ (202).. కీమర్ రోచ్ (233 బంతుల్లో 58 నాటౌట్) అద్భుత ఇన్నింగ్స్‌తో విండీస్‌ను గెలుపు వాకిటి వరకు తీసుకెళ్లారు. 72 పరుగులకే 4 వికెట్లు కోల్పోయిన దశ నుంచి గెలుపు అంచులకు వెళ్లిందంటే, ఈ విండీస్ యోధుల పోరాటం ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చు. అంత భారీ లక్ష్య ఛేదనలో విండీస్ ఆటగాళ్లు ఒత్తిడికి లోనుకాకుండా ఏకంగా 163.3 ఓవర్లు ఎదుర్కోవడం అంటే సామాన్యమైన విషయం కాదు. చేతిలో 4 వికెట్లు ఉండి, గెలుపుకు 74 పరుగుల దూరంలో ఉన్న సమయంలో (457/6), ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో ఈ మ్యాచ్ డ్రాగా ప్రకటించారు. ఈ మ్యాచ్ డ్రాగా ముగిసినా పరోక్షంగా విండీస్ గెలిచినట్లే. విండీస్ యోధుల పోరాటాన్ని యావత్ క్రికెట్ ప్రపంచం? కీర్తించింది.

## ఫిడే సర్క్యూట్‌లో విజయం.. కాండిడేట్స్ బరిలో ప్రజ్ఞానంద!

భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద ఫిడే సర్క్యూట్ 2025 టోర్నీలో విజేతగా నిలిచాడు. లండన్ చెస్ క్లాసిక్ ఓపెన్‌లో ఆఖరి నిమిషంలో అడుగుపెట్టిన టీమిండియా స్టార్ సంచలన విజయాలు నమోదు చేశాడు. వచ్చే ఏడాది జరుగబోయే ప్రతిష్ఠాత్మక క్యాండిడేట్స్ టోర్నీకి అర్హత సాధించాడు. ఫిడే ర్యాపిడ్, ఫిడే బ్లిట్జ్ రౌండ్ ఫలితాలతో సంబంధం లేకుండా కాండిడేట్స్ బెర్త్ సాధించాడు ప్రజ్ఞానంద.

ఫిడే సర్క్యూట్ 2025లో ప్రజ్ఞానంద సూపర్ ఫామ్ కొనసాగించాడు. హ్యాట్రిక్ విజయాలతో దూసుకెళ్లిన భారత స్టార్ మనదేశం నుంచి క్యాండిడేట్స్‌కు ఎంపికైన నాలుగో ప్లేయర్. అతడికంటే ముందు కోనేరు హంపి, దివ్యా దేశ్‌ముఖ్ ప్రజ్ఞానంద సోదరి ఆర్ వైశాలి ఈ మెగా టోర్నమెంట్‌కు అర్హత సాధించారు. ఫిడే మహిళల వరల్డ్ కప్‌లో టాప్3లో నిలవడం ద్వారా దివ్య, హంపి, వైశాలి బెర్తు దక్కించుకున్నారు. ఇతర దేశాల గ్రాండ్‌మాస్టర్లు.. అనిశ్



గిరి, ఫాబియానో కరౌనా, మథియస్ బ్లూబౌమ్, జవొఖిర్ సిండరోవాలు సైతం క్యాండిడేట్స్‌కు క్వాలిఫై అయ్యారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.